RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 86 | గురువారం, మే 2, 2024 | పేజీలు : 4

### ఈసీ కీలక నిర్ణయం.. పోలింగ్ సమయం పెంపు

హైదరాబాద్: తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. పోలింగ్ సమయాన్ని గంటపాటు పొడిగిస్తున్నట్లు ఈసీ ప్రకటించింది. తెలంగాణలో ఈ నెల (మే) 13న లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్‌కు సమయం ఇచ్చారు. తాజాగా ఆ సమయాన్ని సాయంత్రం 6 గంటల వరకు పొడిగించారు. అయితే నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే పోలింగ్ నిర్వహిస్తామని ఏజెన్సీ స్పష్టం చేసింది.

# ఫ్రీ బస్సు తప్ప అంతా తుస్సు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి: ' మారుమూల గిరిజన ప్రాంతమైన మహబూబాబాద్ ను కెసిఆర్ జిల్లాను చేసిండు.. మరి ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి జిల్లాను రద్దు చేస్తామంటుండు.. ఏమంటా రు' అని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మహబూబాబాద్ ప్రజలను ప్రశ్నించారు. మానుకోట జిల్లా ఉండాలంటే మాలోత్ కవితను గెలిపించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ సెంటర్‌లో నిర్వహించిన రోడ్ షోలో జనాలకు పిలుపునిచ్చారు. 'కాంగ్రెస్ గత ఎన్నికల ముందు అర చేతిలో వైకుంఠం చూపించింది. లేనిపోని అమలు కాని ఎన్నో హామీలను గుప్పించి ప్రజలను ఏమార్చి, మోసం చేసి అధికారంలోకి వచ్చింది' అని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్క ఉచిత బస్సు తప్ప ఏదీ నెరవేర్చలేదన్నారు. సంక్షేమ పథకాలు మంచివేనని.. ఉచిత బస్సు ద్వారా ఆటో రిక్షా కార్మికులు రోడ్డున పడ్డారని.. అనేకమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వారికి అన్నివిధాలుగా న్యాయంచేయాలని.. వారి సమస్యల కోసం సాగే ఉద్యమాల్లో త మ పార్టీ వెంటనడుస్తుందన్నారు. దగా చేసిన కాం గ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే ఇచ్చిన హామీలన్నీ కింద పడేస్తారని ఆరోపించారు. 'రైతులకు రైతుబంధు కెసిఆర్ ఎకరాకు పది వేలే ఇస్తాండు.. మేమైతే రూ.15 వేలు ఇస్తామన్నారు. కానీ ఒక్కరికైనా ఇచ్చారా రూ.15 వేలు అని ప్రశ్నించారు. కొత్తవి రాలేదు.. పాతవి ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. వడ్లు కొనేనాధుడే లేడని.. క్వింటాలుకు ఐదొందల బోనస్ కూడా బోగస్ అని పేర్కొన్నారు. ఐదు నెలల్లోనే పంటలు నీరు, కరెంటు లేక ఎండిపోయి రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ఏమైందని.. మహబూబాబాద్, డోర్నకల్‌లో తాగునీటి కష్టాలతో ప్రజలు విలవిల్లాడుతున్నారన్నారు. కరెంటు సక్రమంగా సరఫరా కావడం లేదన్నారు. రైతు కూలీలకు నెలకు రూ.1200 ఇస్తామని చెప్పారు ఎక్కడైనా ఇచ్చారా అని నిలదీశారు. 'ఎలక్షన్ కమిషన్ నా మీద 48 గంటల నిషేధం విధించింది. అడ్డగోలుగా మాట్లాడినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిషేధం లేదు' అని అన్నారు. ఎలక్షన్ కమిషన్ నిషేధం వల్ల ఎక్కువగా మాట్లాడలేక పోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. నామీద 48 గంటలు నిషేధం విధిస్తే.. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 96 గంటలు కష్టపడి పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు. మోడీ రూ.15 లక్షలు వస్తాయని చెప్పారు.. ఏ ఒక్కరికైనా వచ్చాయా అని సభికులను ప్రశ్నించారు. గోదావరి నది నీటిని నరేంద్రమోడీ ఇతర రాష్ట్రాలకు తరలించడానికి ప్రయత్నం చేసినా ముఖ్యమంత్రి సప్పుడు కూడా చేయడం లేదని ఎద్దేవా చేశారు. కృష్ణా నీటిని కెఆర్ఎంబికి అప్పగించారన్నారు. మోడీవి అన్నీ నినాదాలే తప్ప ఏ పథకం అమలు కాలేదని అన్నారు. 45 డిగ్రీల ఎండలో కూడా ఉప్పెనలా ..ఆవేశపూ రితంగా తరలివచ్చిన జనాలకు కెసిఆర్ ధన్యవాదాలు తెలిపారు. గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడంతో పాటు బంజారా భవన్‌ను మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ నేతృత్వంలో నిర్మించుకున్నామని అన్నారు.



# మజ్లిస్ కోటలో అమిత్ షా

హైదరాబాద్ : మజ్లిస్‌కు కంచుకోట అయిన హైదరాబాద్ పార్లమెంటు స్థానంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచారం హోరెత్తించారు. తిరుగులేని శక్తిగా ఉన్న మజ్లిస్ స్థానంలో బిజెపి జెండా ఎగురవేసేందుకు బుధవారం రాత్రి భారీ రోడ్ షో నిర్వహించారు. మజ్లిస్ ఇలాఖా అంతా కాషామయంగా మారింది. హైదరాబాద్ పార్లమెంటు స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీలో ఉన్న మాధవీ లతకు మద్దతుగా ఈ రోడ్ షో నిర్వహించారు. పాతబస్తీకి చేరుకున్న అమిత్ షా తొలుత చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లాల్ దర్వాజ నుంచి సుధా టాకీస్ వరకు రాత్రి 8 గంటల నుంచి 9 గంటల వరకు మాధవీలతకు మద్దతుగా అమిత్‌షా రోడ్ షోలో పాల్గొన్నారు. రోడ్ షోలో బిజెపి నాయకులతో కిక్కిరిసింది. రోడ్ షో దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ మాధవీ లతకు మద్దతు ఇచ్చి గెలిపించాలని అభ్యర్థించారు. జై శ్రీరామ్, జై హింద్ నినాదాలతో ముందుకు సాగారు. పాత బస్తీ రోడ్లన్నీ బిజెపి కార్యకర్తలు,నాయకులతో నిండిపోయింది.

# ఖబడ్దార్.. మోడీ



కోరుట్ల: అధికార బలంతో, గుజరాత్ ఆధిపత్యంతో తెలంగాణ ఆత్మగౌరవాన్ని బెదిరిస్తే ఊరుకునేది లేదని 'ఖబడ్దార్ మోడీ' అంటూ సిఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. నిజామాబాద్ పార్లమెంట్ ని యోజకవర్గ పరిధిలోని జగిత్యాల జిల్లా, కో రుట్ల అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం జరిగిన జన జాతరసభలోఆయన ఘాటుగా ప్రసంగించారు.అధికారం ఉందనే ధై ర్యంతో బెదిరిస్తే నిజాంకు, రజాకార్లకు ప ట్టి న గతే పడుతుందని ప్రధానిని ఉద్దేశించి వ్యా ఖ్యానించారు. రిజర్వేషన్లపై బహిరంగం గా ప్రశ్నించినందుకే తనపై కేసులు పెట్టారని ఆ రోపించారు. తెలంగాణలో కిషన్ రెడ్డి, బం డి సంజయ్, అరవింద్ లాంటి బిజెపి ఎంపిలు న్నా ఇక్కడ కేసు నమోదు చేయకుండా ఢిల్లీ లో కేసులు పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. 'నీ గుజరాత్ ఆధిపత్యంతో బెదిరిస్తే 40 కోట్ల నా తెలంగాణ ప్రజలు, 50 లక్షల నిరుద్యోగ యువత ఊరుకోరు' అని హెచ్చరించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీడియో మా ర్ఫింగ్ కేసులో ఢిల్లీ పోలీసుల నోటీసులపై స్పందించారు. హెలికాప్టర్ ద్వారా మధ్యా హ్నం ఒంటి గంటకు కోరుట్లకు చేరిన రేవంత్‌రెడ్డికి పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్య ర్థి, పట్టభద్రుల ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి, కోరుట్ల కాంగ్రెస్ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఘనంగా స్వాగతం పలికారు.పలువురు మం త్రులు, ఇన్చార్జీలు ప్రసంగిస్తుండగా సుమా రు 45 నిమిషాల పాటు సిఎం రేవంత్ వేదికపై పార్టీ కీలక నేతలతో మాట్లాడి, ముఖ్య నా యకుల సన్మానాలు స్వీకరించి వారితో సెల్ఫీ లు దిగారు. ఢిల్లీ పోలీసుల నోటీసులో భా గంగా బుధవారం ఢిల్లీలో విచారణకు హాజరు కావాల్సిన సిఎం రేవంత్ కోరుట్ల జన జా తర సభలో పాల్గొని, సుమారు 30 నిమిషాల పాటు వాడిగా, వేడిగా ప్రసంగించారు. మిత్రులారా... అంటూ తన ప్రసంగాన్ని ఆరంభించిన ముఖ్యమంత్రి మొదటగా కార్మికులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెలో పాల్గొన్న సింగరేణి, ఆర్‌టిసి, విద్యు త్తు, రిక్షా, ఆటో కార్మికుల కృషి, త్యాగం మరువలేనిదని కొనియాడారు. ప్రాణ సమానమైన కాంగ్రెస్ కుటుంబ సభ్యులారా అని సం బోధిస్తూ.. ఇప్పుడు జరుగుతున్న 18వ పార్లమెంటు ఎన్నికలు ఆషామాషీవి కావన్నారు. 400 సీట్ల నినాదంతో వస్తున్న బిజెపి ఎస్‌సి, ఎస్‌టి, బిసి రిజర్వేషన్ల ఎత్తివేతతో పాటు రా జ్యాంగ సవరణ కుట్రతో ఉందని దుయ్యబట్టారు. రిజర్వేషన్లపై బహిరంగంగా ప్రశ్నించినందుకే తనపై కేసులు పెట్టారని, తెలంగాణ లో పదేళ్ల పాలనలో 100 ఏళ్ల దోపిడీకి కారకుడైన కెసిఆర్ కూడా తన పాలనలో చేసింది ఇదే అన్నారు. ప్రశ్నించిన వారిపై తప్పుడు కే సులు పెట్టడం, జైలుకు పంపడం జరిగిందం టూ ఈ కేసులు, జైలు తనకేమీ కొత్త కాదని రేవంత్ పేర్కొన్నారు. 13 ఏళ్లు ముఖ్యమంత్రి గా, పదేళ్లు ప్రధానమంత్రిగా ఉన్న దేశ ప్ర ధాని మోడీ తన కంటే వయసులో పెద్దవాడని, వ్యక్తిగతంగా ఆయనను గౌరవిస్తానని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం మెట్రో రైలు ఏర్పాటు, మూసీ నది ప్రక్షాళన, తాగునీటి కోసం కృష్ణా జలాల విషయమై నిధులడిగితే ఆయన మొండిచేయి చూపారన్నారు. మోడీ పదేళ్ల పాలనలో తెలంగాణకు ఇచ్చింది 'గాడిదగుడ్డు' అంటూ సభకు హాజరైన జనంతో అనిపిస్తూ, గాడిదగుడ్డు నమూనా చూపుతూ ఎద్దేవా చేశారు. నిన్న తెలంగాణకు వచ్చిన మోడీ బయ్యారం ఫ్యాక్టరీ, పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా, పసుపు బోర్డు ఏర్పాటు, షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ గురించి మాట్లాడకుండా ప్రజలను మోసగించారని ఆరోపించారు.

### దిశ నిందితుల ఎన్‌కౌంటర్

### పోలీసులపై చర్యలకు...

## హైకోర్టు నో..



హైదరాబాద్: శంషాబాద్ లో 2019 నవంబర్ 27లో జరిగిన దిశ హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ కేసులోని నలుగురు నిందితులను పోలీసులు అప్పుడే ఎన్ కౌంటర్ చేశారు.. ఈ ఎన్ కౌంటర్ పై కోర్టులో కేసు నడుస్తోంది. ఎన్ కౌంటర్ పై సిర్పూర్ కమిషన్ కూడా ఏర్పాటయింది. ఈ కమిషన్ ను సుప్రీంకోర్టు నియమించింది. ఈ కమిషన్ నివేదిక కూడా ఇచ్చింది. దిశ నిందితులను ఎన్ కౌంటర్ చేసిన పోలీసు అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కమిషన్ సూచించింది. అయితే సిర్పూర్ కమిషన్ నివేదిక ఆధారంగా సదరు పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. కమిషన్ నివేదికపై ఏడుగురు పోలీసు అధికారులు, షాద్ నగర్ తహశీల్దార్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు సదరు పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవద్దని స్టే విధించింది.

### సనాతన ధర్మాన్ని...

# అవమానించిన కాంగ్రెస్


- యోగి ఆదిత్యనాథ్



లక్నో: స్వాతంత్ర్యం అనంతరం దిశను కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నాయకత్వ రహితంగా కూడా మారిపోయిందని ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి, బిజెపి నాయకుడు యోగి ఆదిత్యనాథ్ విమర్శించారు. భారతీయ నాగరికతను, సంస్కృతిని అప్రతిష్ట పాల్జేయడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం నాడిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని దూషించడానికి, సనాతన ధర్మాన్ని అవమానించడానికి కాంగ్రెస్ నాయకులు పదేపదే ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో యుపిఎ హయాంలో కేంద్ర హోం మంత్రిగా పనిచేసిన ఒక కాంగ్రెస్ నాయకుడు కాషాయ ఉగ్రవాదం పేరుతో భారతీయ సనాత సంస్కృతిని అవమానించడానికి ప్రయత్నించారని ఆయన తెలిపారు. దేశంలో తీవ్రవాదం, నక్సలిజం సమస్యలకు కాంగ్రెస్ విధానాలే కారణమని ప్రతి ఒక్కరికీ తెలుసునని ఆయన అన్నారు.

# సల్మాన్ ఇంటివద్ద కాల్పుల సంఘటన..

# కస్టడీలో నిందితుడి ఆత్మహత్య





ముంబై : ప్రముఖ బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ ఇంటివద్ద ఇటీవల జరిగిన కాల్పులకు సంబంధించి కస్టడీకి తీసుకున్న కొంతమంది నిందితుల్లో ఒకడైన అనూజ్ తపన్ బుధవారం బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీస్ లాకప్‌లో ఉన్న అతడు బుధవారం ఉదయం బాత్రూమ్‌కు వెళ్లి బెడ్‌షీట్‌తో ఉరేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే అధికారులు అప్రమత్తమై సమీపం లోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్టు పోలీస్‌లు వెల్లడించారు. పంజాబ్‌కు చెందిన 23 ఏళ్ల అనూజ్‌ను ఏప్రిల్ 26 న పోలీస్‌లు అరెస్ట్ చేశారు. సల్మాన్ ఇంటివద్ద ఏప్రిల్ 14న కాల్పులు జరిగాయి. ముంబై లోని బాంద్రా ప్రాంతంలో గల గెలాక్సీ అపార్ట్‌మెంట్స్‌లో సల్మాన్ ఉంటున్నారు. అక్కడకు మోటారు సైకిల్‌పై ఇద్దరు వచ్చి నాలుగు రౌండ్ల కాల్పులు జరిపి పరారయ్యారు.

# లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్






లోక్సభ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు గాను సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తప్పక చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుంచి ఎన్నికల అధికారి గౌతమ్, అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజేశ్వర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పార్లమెంట్ స్థానానికి పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు. పారదర్శకంగా హెూం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8న రెండవ దశ హెూం ఓటింగ్ పూర్తి చేయాలని, హెూం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని, ఇంటి వద్ద ఓటు వేసే సమయంలో ఓటు గోప్యత కాపాడేలా చూడాలని, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయాలని అన్నారు. ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఓటరు తుది జాబితా రూపొందించడం జరిగిందని, అలాగే ఓటర్ సమాచార స్లిప్పులను ప్రతి ఓటర్ కు అందేలా బూత్ స్థాయి అధికారులతో పంపిణీ చేస్తున్నామని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని తెలిపారు . జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డులు త్వరితగతిన పంపిణీ చేస్తామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంను ఏర్పాటు చేశామని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేశామని, మే 3 నుంచి హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, క్రిటికల్, అర్బన్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సీసీ కేమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. లోక్ సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.

## సంపాదకీయం

### వృర్థ జలాలు – జలభద్రత

నీరు నీరు వంకకే పారుతుంది... ఇది మన ఇంగిత జ్ఞానం. నీరు నీటికే చేరాలిగాని వృర్థమై పోకూడదు అనేది నేడు మనం నేర్చుకోవాల్సిన ఒక ఆవశ్యక పాఠం. స్వచ్ఛమైన నీరు మనకు అందుబాటులో లేకపోతే మన ఆరోగ్యం దెబ్బ తింటుంది, జీవితం దుర్భరమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దశాబ్దాలుగా గ్రామీణ ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని సమకూర్చేందుకు శతథా ప్రయత్నిస్తున్నాయి. వాస్తవంలో జరుగుతున్నదేమిటి? నీటి సరఫరా సదుపాయాలు గ్రామాలకు సమకూరుతున్నా గ్రామస్తులకు నీరు అందుబాటులో లేని గ్రామాలు పెద్ద సంఖ్యలో ఉంటున్నాయి. ఎందుకిలా జరుగుతోంది? నీటి సరఫరా అనేది కేవలం పైప్లైన్ల నిర్మాణ వ్యవహారం మాత్రమే కాదు, సరఫరా వ్యవస్థకు మూలమైన జలవనరు నిరంతరాయంగా నీటిని సమకూర్చేదిగా ఉండేలా మనం జాగ్రత్తపడాల్సిన అవసరమున్నది. నీటి సరఫరా సదుపాయాలు ఉండవచ్చు. అయితే సరఫరాకు మూలమైన జలవనరు ఎండిపోయినా, కలుషితమయినా నీటి పంపిణీ యంత్రాంగం నిరుపయోగమైపోతుంది. నీటి సరఫరా వ్యవస్థ నిరంతరం పని చేసేలా చూడడం, ముఖ్యంగా సరఫరాకు ప్రధాన ఆధారమైన జలవనరు శాశ్వతంగా ఉండేలా చేయడమనేది చాలా అవసరం. ఇందుకు చేపడుతున్న చర్యలు లోపభూయిష్టంగా ఉంటున్నాయి. భారత ప్రభుత్వ జల్ జీవన్ మిషన్ (జెజెఎమ్) ఈ మౌలిక లోపాన్ని గుర్తించి, దాన్ని తొలగించేందుకు ప్రాధాన్యమిచ్చింది. పైప్లు, ట్యాప్ల ద్వారా నీరు నిరంతరం ప్రవహించేలా చేయడమే జెజెఎమ్ లక్ష్యంగా ఉన్నది. ప్రతి గృహంలోనూ ట్యాప్ నేర్పాటు చేయడమే కాకుండా, ఆ ట్యాప్ అవిశ్రాంతంగా పనిచేస్తుండడం అంటే నీటి సరఫరాను అన్ని వేళలా కొనసాగిస్తుండడమే జెజెఎమ్ అతి ముఖ్య లక్ష్యంగా ఉన్నది. ఈ లక్ష్యం నెరవేరాలంటే జల వనరుల మన్నికను మెరుగుపరచడంపై దృష్టిని కేంద్రీకరించవలసి ఉన్నది. మరింత స్పష్టంగా చెప్పాలంటే కుంట, చెరువు, సరస్సు ఎట్టి పరిస్థితులలోను అక్రమ ఆక్రమణలకు గురికాకుండా జాగ్రత్తపడాలి. వాటర్ షెడ్ (సరస్సు, నది మొదలైన కేంద్ర స్థానాలకు నీరంతా ప్రవహించే భూభాగం) సురక్షితంగా ఉండాలి. నీటి వనరు నది, సరస్సు లేదా చెరువు ఏదైనప్పటికీ అది సదా పునశ్శక్తిమంతమవుతూ ఉండాలి. భూమిపై విసర్జించిన మల మూత్రాలు లేదా టాయ్లెట్లు, ట్యాప్లు ఉన్న గృహాలలో వినియోగించి వదిలివేసిన నీటి మూలంగా జలవనరులు కలుషితం కాకుండా ఉండాలి. గృహావసరాలకు సరఫరా చేస్తున్న నీటిలో 80 శాతాన్ని వృర్థ జలంగా వదిలివేస్తున్నాం. ఇది విస్మరించలేని వాస్తవం. గ్రామీణ గృహాలలో కనిష్ఠ పరిమాణంలో నీటిని వినియోగించే టాయ్లెట్ల నిర్మాణానికే ప్రభుత్వాలు అమలుపరుస్తున్న పారిశుధ్య కార్యక్రమాలు ప్రాధాన్యమిస్తున్నాయి. వృర్థ జలంలో చాలా భాగం గ్రే వాటర్ (స్నానాలకు, బట్టలు ఉతకడానికి లేదా వంట పాత్రలు కడగడం మొదలైన పనులకు ఉపయోగించగా వెలువడిన నీరు). ఈ నీటిని వీధుల్లోకి వదిలివేయడం కద్దు. ఆ వృర్థ జలాలతో వీధుల్లో మడుగులు ఏర్పడుతాయి. అవి రోగకారక క్రిములకు నెలవులై అంటు వ్యాధులు ప్రబలడానికి కారణమవుతున్నాయి. అంతేకాకుండా ఆ నీటి మడుగులు, భూగర్భ జలాలు, ఉపరితల జలాలు కలుషితమయ్యేందుకు కూడా కారణమవుతున్నాయి. ఈ వృర్థ జలాలను సాగు ప్రయోజనాలకు ఉపయోగించడం లేదా భూగర్భ జలాలను పునశ్శక్తిమంతం (రీఛార్జ్) చేసేందుకు వినియోగించడ మనేది చాలా ముఖ్యం. అప్పుడే నీటి సరఫరా నిరంతరాయంగా జరుగుతుంది. ఇది నీరు నీటికి చేరడమే. ఆ నీరు వృర్థమైపోదు. నీటి సరఫరాను పారిశుధ్య, వృర్థ జల ఉత్పాదన వ్యవస్థతో అనుసంధానం చేయవలసి ఉన్నది. మనం నీటిని కలుషితం చేస్తున్నామంటే దానిని వృథా చేస్తున్నామన్న వాస్తవాన్ని అర్థం చేసుకోవాలి. నిజమేమిటంటే వృర్థ జలాలను సురక్షితంగా వదలివేయడం జరగనంతవరకు టాయిలెట్ నిర్మాణ కార్యక్రమం పరిపూర్ణం కాదు. టాయిలెట్ గుంటలలోని మల పంకాన్ని అదే విసర్జన స్థలంలోనే శుద్ధి చేయాలి లేదా మలాన్ని సేకరించి శుద్ధికేంద్రాలకు తీసుకువెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు ఉండాలి. అలా శుద్ధి చేసిన మలాన్ని నీరు లేదా నేల కలుషితం కాకుండా ఎరువుగా ఉపయోగించుకోవచ్చు. శుద్ధి చేసిన తరువాత దానిని నేలపై పునః ఉపయోగించాలి. మనం తిన్న తరువాత విసర్జించే ఆహారమే మల పదార్థం. పోషకాలు సమృద్ధిగా ఉండే నత్రజని, భాస్వరాన్ని మన ఆహార వనరులు నేల నుంచి తీసుకుంటాయి. ఆహారాన్ని తిని విసర్జించిన తరువాత ఆ మలపదార్థాన్ని మళ్లీ భూమిలో కలిసిపోయేలా చూడాలి. అయితే శుద్ధి చేసిన తరువాత మాత్రమే అలా చేయాలి. వృర్థ పదార్థాల పునర్వినియోగమనేది మన ఆరోగ్యానికి హానికరం కాకూడదు.

మరో ముఖ్యమైన వాస్తవమేమిటంటే ప్రజాసమూహాలు భాగస్వాములు కానంత వరకు నీటి సరఫరా పథకాలు సక్రమంగా పని చేయనివిగా మిగిలిపోతాయి. నిజానికి పూర్తిగా నిష్ప్రయోజన మవుతాయి. సమస్యమిటంటే నీటి వనరుల నిర్వహణ, భూముల వ్యవహారాల సంబంధిత అధికార వ్యవస్థలు వేర్వేరుగా ఉండడమే. నీటి వనరుల నిర్వహణ బాధ్యత, నీటిపారుదల వ్యవస్థపై నియంత్రణ వేర్వేరు ప్రభుత్వ విభాగాల పరిధిలో ఉంటాయి. ఆరగాణి ప్రాంతం మరో విభాగం పరిధిలో ఉంటుంది.

## ఉమ్మడి మండలంలో ఘనంగా మేడే వేడుకలు





**శామీర్ పేట, (గరుడ వార్త) :** ఉమ్మడి శామీర్ పేట మండలంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మండలంలోని కార్మికులు పెద్ద ఎత్తున మేడే ఉత్సవాలను నిర్వహించారు. మండల పరిధిలోని పరిశ్రమల వద్ద కార్మిక సంఘాలు మేడే జెండాలను ఎగురవేసి వేడుకలను జరుపుకున్నారు. గ్రామ పంచాయతీల వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాలను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆటో యూనియన్ నాయకులు, సిపిఐ, సిపిఎం, సిఐటియు, ఐఎప్టియు, పలు సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి జండాలని ఆవిష్కరించారు. మండల కేంద్రం శామీర్ పేట లో ఐఎప్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మొరుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. అలియాబాద్ విద్యుత్ సబ్స్టేషన్ వద్ద సిఐటియు నాయకుడు గౌతమ్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం



**శామీర్ పేట, (గరుడ వార్త) :** ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని ఆ పార్టీ నాయకులు భీమా వ్యక్తం చేశారు. బుధవారం ఉమ్మడి శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితోనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే కేవలం మూడు నెలల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ చేతు గుర్తుకు ఓటు వేసి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇంటింటికి వీధి వీధికి తిరుగుతూ సునీతమహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి ఇక్కడ ప్రజల సమస్యల పరష్కారానికి కృషి చేస్తారని ప్రజలకు వివరిస్తూ, మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి కి హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా నగదును తరలిస్తుండగా పట్టుకున్న ఏస్ ఓ టి పోలీసులు

### - క్యూ ఆర్ కోడ్ లేకుండా నగదు తరలిస్తున్న సీఎంఎస్ వాహనం సిబ్బంది





**శామీర్ పేట, (గరుడ వార్త) :** శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏస్ ఓ టి పోలీసులు అక్రమంగా తరలిస్తున్న నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీఎంఎస్ (ఏటీఎం డిపాజిట్ చేయు సంస్థ)కు చెందిన టీఎస్ 08 యూకే 3184 నంబరు గల వాహనంలో క్యూ ఆర్ కోడ్ లేకుండా నగదును తరలిస్తున్నారన్న పక్క సమాచారంతో మూడు చింతలపల్లి గ్రామ పరిధిలో మేడ్చల్ ఏస్ ఓ టి పోలీసులు మంగళవారం రాత్రి పట్టుకున్నారు. క్యూఆర్ కోడ్ లేకుండా తరలిస్తున్న రూ. 9. 11 లక్షల నగదును పోలీసులు సీజ్ చేశారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గొర్రె పొటేల్ పందెం నిర్వాహకుల అరెస్టు చేస్తే శామీర్ పేట పోలీసులు



**శామీర్ పేట, (గరుడ వార్త) :** పశువులతో పందాలు నిర్వహిస్తున్న వారిని శామీర్పేట పోలీసులు అదుపులో తీసుకున్నారు. గొర్రె పొటేల్ పందెం నిర్వాహకులను అరెస్ట్ చేసిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో కొందరు గొర్రె పొటేల్ పందాలను నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 2 గొర్రె పొటేళ్లు, 2 ఆటోలు, 8 మందిని పోలీస్ లు అదుపులోకి తీసుకున్నారు. ఈ పందెంలో దాదాపు 27వేల రూపాయలు ఆన్లైన్ బెట్టింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చేవెళ్లలో సినీ సాహితికి గ్లాసు



హైదరాబాద్: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. భానుడు భగ భగ మండుతున్నప్పటికీ, అభ్యర్థులు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఊరూ వాడా తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రదేశ్ లోనూ పలువురు సినీ తారలు ఎన్నికల బరిలో నిలిచారు. అసెంబ్లీతో పాటు పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్, నటసింహం నందమూరి బాలకృష్ణ, నటి రోజా ఎన్నికల సంగ్రామంలోకి దిగారు. ఈ ముగ్గురు అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీకి దిగారు. ఇక తెలంగాణలోనూ ఓ సినీ నటి లోక్ సభ ఎన్నికల బరిలో నిలిచింది. ఆమె మరెరో కాదు నటి సాహితీ దాసరి. 'మా ఊరి పొలిమెర', 'పొలిమెర 2' సినిమాల్లో కీలక పాత్ర పోషించింది సాహితీ దాసరి. ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగింది. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసింది. ఆమె నామినేషన్ ను ఎన్నికల అధికారులు యాక్సెప్ట్ చేశారు. 29 ఏండ్ల సాహితీకి గాజు గ్లాస్ గుర్తును కేటాయించారు. ఈ విషయాన్ని సాహితి సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. తనకు ఈసీ గాజు గ్లాస్ కేటాయించినట్లు వెల్లడించింది. అందరూ తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేసింది. అయితే, గాజు గ్లాస్ సింబల్ ను చూసి చాలా మంది కన్ఫ్యూజ్ అవుతున్నారు. ఆమె జనసేన నుంచి బరిలోకి దిగుతున్నారా? అని అపోహపడుతున్నారు. అయితే, తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగానే బరిలోకి దిగినట్లు తెలిపింది సాహితీ. ఈ గాజు గ్లాస్ గుర్తు ఆమెకు కలిసి వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జనసేన కార్యకర్తలు కూడా తనకు ఓటు వేసే ఛాన్స్ ఉందంటున్నారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయా పార్టీల నుంచి బలమైన అభ్యర్థులు బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోటీలో ఉండగా, కాంగ్రెస్ నుంచి రంజిత్ రెడ్డి బరిలోకి దిగారు. బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పోటీకి దిగారు. వీరితో సాహితీ దాసరి పోటీ పడటం విశేషం. అత్యంత బలమైన అభ్యర్థుల మధ్య ఆమెకు ఎన్ని ఓట్లు పడే అవకాశం ఉంది? అనేది ఆసక్తికరంగా మారిందితొలుత షార్ట్ ఫిలిమ్స్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్నది సాహితీ దాసరి. అనంతరం ప్రదీప్ 'పెళ్లి చూపులు' షోతో బాగా క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమా పరిశ్రమలోకి అడుగు పెట్టింది. 'మా ఊరి పొలిమేర', 'పొలిమేర 2', 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్', 'సర్కారు నౌకరి', 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' సినిమాల్లో నటించింది. ప్రస్తుతం 'కంచు కనకమాలక్ష్మి' సహా పలు సినిమాల్లో నటిస్తోంది.

# జోరుగా మైకుల హోరు

## - పతాకస్థాయికి చేరిన ప్రచారం

వరంగల్: 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో.....ప్రధాన రాజకీయ పార్టీలు దూకుడు పెంచాయి. అన్ని పార్టీలు ప్రచారంలో ఆరాటం, ఆర్భాటం , పోరాటం ప్రదర్శిస్తున్నాయి. ప్రచారానికి తమ స్టార్ క్యాంపెయినర్లను బరిలోకి దింపుతున్నారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ.....ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, మంత్రులు, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉన్న నేతలను ప్రచారాలకు దింపుతున్నాయి. ఇక బీఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సైతం జిల్లాలో పర్యటిస్తూ.... పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్పంచుకుంటున్నారు. ఇప్పటికే వరంగల్ జిల్లాలో కేటీఆర్ పర్యటన పూర్తి చేయగా..... పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అంతకుముందు వరంగల్ లోక్ సభ నియోజకవర్గ ముఖ్య నేతలతో మాజీ మంత్రి హరీష్ రావు సమావేశం అయ్యారుహనుమకొండలోని కెప్టెన్ లక్ష్మి కాంతరావు నివాసంలో బస చేయనున్నారు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వారం రోజుల వ్యవధిలోనే వరంగల్ పార్లమెంటరీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ రెండో బహిరంగ సభ నిర్వహిస్తుంది. ఇప్పటి వరకు ఒకే లోక్ సభ నియోజకవర్గ పరిధిలో రెండు బహిరంగ సభలు జరగలేదు. అయితే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారట. అందులో భాగంగానే ఈనెల 30వ తేదీన రేగొండ మండల కేంద్రంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా వస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందుకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.మరోవైపు వరంగల్ లోక్ సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించాలని కోరుతూ..... మే 3న హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ శివారులో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్నారు. ఇప్పటికే ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారు కాగా...... అందుకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర బీజేపీ నేతలు పర్యవేక్షిస్తున్నారు. నరేంద్ర మోదీతో పాటు జాతీయస్థాయి నేతలు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొంటారని సమాచారం. వరంగల్ సెగ్మెంట్ పై బీజేపీఆశలు పెట్టుకుంది. ఆరూరి రమేష్ నామినేషన్ కు ఉత్తర్ ప్రదేశ్ సీఎం పుష్కర్ సింగ్ హాజరయ్యారు. ఇక నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈనెల 29తో ముగియనుంది. దీంతో ఫైనల్ గా ఎంత మంది అభ్యర్థులు బరిలో నిలుస్తారు? ఒక్కో సెగ్మెంట్ కు ఎంత మంది ఫైనల్ గా పోటీ పడుతున్నారు అనేది రేపటితో క్లారిటీ రానుంది. మొత్తానికి సరిగ్గా 10 రోజుల పాటు ఎన్నికల ప్రచారం రాష్ట్రంలో జోరుగా సాగనుంది.

# అప్పటి ఆధిక్యం నిలిచేనా.....?



లోక్సభ ఎన్నికల రెండో దశలో భారతీయ జనతా పార్టీ ఒక ప్రత్యేకమైన సమస్య నెదుర్కొంటున్నది. రెండో దశ పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలలో అత్యధిక స్థానాలు బీజేపీ అధీనంలో ఉన్నాయి. నేడు పోలింగ్ జరగనున్న 87 స్థానాలలో బీజేపీ, దాని మిత్రపక్షాలు 2019లో 62 కైవసం చేసుకోగా, కేవలం 24 సీట్లలో మాత్రమే ఇండియా కూటమి విజయం సాధించింది. ఆ ఆధిక్యతతో అధికార కూటమి ప్రస్తుత ఎన్నికలలో కూడా అత్యధిక సీట్లను గెలుచుకోగలదనుకోవడం భ్రమే అవుతుంది. ఇందుకు అనేక కారణాలున్నాయి. 2019 నాటి సంఖ్యాబలం ప్రస్తుత పరిస్థితులను ప్రతిబింబించడం లేదు. 2019 అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రాతిపదికన చూసినప్పుడు అధికార ప్రతిపక్ష కూటముల బలాబలాల్లో చోటుచేసుకున్న మార్పులు తెలియవస్తాయి. 2019 అనంతర అసెంబ్లీ ఎన్నికలలో సాధించిన ఆధిక్యతలతో సర్దుబాటు చేసినప్పుడు ఉభయ కూటముల మధ్య పోటీ ఇంచుమించు సమస్థాయిలో ఉన్నట్టు అర్థమవుతుంది. ఈ ప్రకారం ఎన్డీఏ 44 సీట్లలోను, ఇండియా కూటమి 43 సీట్లలోను ముందంజలో ఉన్నట్టు స్పష్టమవుతుంది. బీజేపీకి మరో సమస్య కూడా ఉన్నది. రెండు రాష్ట్రాలలో మినహా బీజేపీ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న సీట్లలో ఆ పార్టీ వివిధ స్థాయిలలో బలహీనంగా ఉన్నది. కాగా ఇండియా కూటమి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలు ఇప్పటికీ ఆ ప్రతిపక్ష కూటమికి కంచుకోటలుగా ఉన్నాయి. బీజేపీ ఎట్టి పరిస్థితులలోను ఆ కోటల్లో పాగా వేయలేదు. చెప్పవచ్చిన దేమిటంటే ఈ రెండో దశ ఎన్నికలలోను బీజేపీ నష్టాలను చవి చూడనున్నది. ఎన్డీఏ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలలో పోలింగ్ శాతం, ఇండియా భాగస్వామ్యపక్షాలు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానాలలో కంటే తక్కువగా ఉంటే అధికార కూటమికి సంభవించే నష్టాలు గణనీయమైనవిగా ఉంటాయి. రెండో దశ ఎన్నికలు జరగనున్న స్థానాలలో ఇండియా కూటమి గతంలో వలే ఇప్పుడూ బలోపేతంగా ఉండడానికి ప్రధాన కారణం కేరళ. ఈ రాష్ట్రంలోని మొత్తం 20 లోక్సభ స్థానాలలోనూ నేడు పోలింగ్ జరగనున్నది లోక్సభ ఎన్నికలలో ఇంతవరకు ఈ రాష్ట్రంలో బీజేపీ ఒక్కసారి కూడా విజయం సాధించలేకపోయింది. అయితే తన ఓట్ల శాతాన్ని మెరుగుపరచుకుంటూ వస్తోంది. 2019లో ఒక నియోజకవర్గం%-% తిరువనంతపురంలో బీజేపీ రెండవ స్థానంలో ఉన్నది. స్వల్ప శాతం ఓట్ల తేడాతో ఓడిపోయింది. మరో రెండు నియోజకవర్గాలలో ఓట్ల వాటాలో నాలుగో స్థానంలో ఉన్నది. కేరళలో బీజేపీ తన ప్రప్రథమ విజయాన్ని సాధించగలిగితే ఆ పార్టీ మహదానందభరితమవుతుంది అయితే కేరళలో గెలుచుకునే సీట్లు బీజేపీ మొత్తంగా గెలుచుకునే సీట్ల సంఖ్యను పెద్దగా పెంచలేవు. ఈ రెండో దశ ఎన్నికలలో బీజేపీ అదృష్ట దురదృష్టాలు కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్రలో నిర్ణయమవనున్నాయి. గత సార్వత్రిక ఎన్నికలలో మూడు రాష్ట్రాలలో అత్యధిక స్థానాలు గెలుచుకున్న బీజేపీ ఈసారి గట్టి పోటీ నెదుర్కొంటున్నది. కర్ణాటకలో రెండో విడత పోలింగ్ జరగనున్న 14 స్థానాలు రాష్ట్ర దక్షిణ ప్రాంతంలో ఉన్నాయి. పాత మైసూరు, కూర్గ్, కోస్తా ప్రాంతాలలో ఈ నియోజకవర్గాలు ఉన్నాయి. కోస్తా ప్రాంతాలలో బీజేపీకి మొదటి నుంచీ మంచి ఆదరణ ఉన్నది. పాత మైసూరు సంస్థానంలో బీజేపీకి పెద్దగా ఆదరణ లేదు. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ గెలుచుకున్న ఒకే ఒక్క స్థానం మైసూరు ప్రాంతంలోనే ఉన్నది. మిగతా రెండు నియోజకవర్గాలను జనతాదళ్ (సెక్యులర్) గెలుచుకున్నది. గ్రామీణ ప్రాంతాలలో ఒక్కలిగ కులస్తులదే పూర్తి ప్రాబల్యం. యూపీలో ఆర్ఎల్డీతో పొత్తు దోహదం చేసిన విధంగా ఒక్కలిగల నాయకత్వంలోని జనతాదళ్ (ఎస్)తో మైత్రి కర్ణాటకలో తన విజయావకాశాలను మెరుగుపరుస్తుందని బీజేపీ విశ్వసిస్తోంది. గతంలోని ఎన్నికల ఫలితాలను పరిశీలించినప్పుడు బీజేపీ%-%జనతాదళ్(ఎస్) పొత్తు ఉభయతారకమైనదని చెప్పవచ్చు. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రాతిపదికన చూస్తే నేడు పోలింగ్ జరగనున్న 14 స్థానాలలో తొమ్మిదిని గెలుచుకోవలసి ఉంటుంది. అయితే బీజేపీ%-%దళ్(ఎస్)లకు లభించిన ఓట్లను కలిపి లెక్కిస్తే కాంగ్రెస్కు ఈ 14 సీట్లలో కేవలం 3 మాత్రమే లభించే అవకాశమున్నది. ఇందుకు బీజేపీ, జనతాదళ్(ఎస్) పార్టీల మధ్య ఓట్ల బదిలీ పూర్తిగా జరగవలసి ఉంది. అయితే అది జరిగే అవకాశం లేదు. అంతేకాకుండా సిద్ధరామయ్య ప్రభుత్వానికి లభిస్తున్న విశేష ప్రజాదరణ కాంగ్రెస్కు లబ్ధి సమకూర్చనున్నది. ఓటర్లు నిజంగా కాంగ్రెస్ వైపు మొగ్గితే బీజేపీ%-% దళ్(ఎస్) కూటమి 3 నుంచి 5 స్థానాలను కోల్పోయే అవకాశమున్నది. రాజస్థాన్లో కూడా ఇండియా కూటమి మంచి లబ్ధి పొందే అవకాశమున్నది. అయితే మొదటి దశలో మాదిరిగా ఈ రెండో దశలో లబ్ధి పొందే అవకాశం లేదు. రాజస్థాన్లో ఈ రెండో దశ ఎన్నికలు మార్వార్, మేవార్ హరోటి ప్రాంతాలలో జరగనున్నాయి. 2019 సార్వత్రిక, 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఈ ప్రాంతాలలోనే బీజేపీ ఘన విజయాలు సాధించింది. ఈ మూడు ప్రాంతాలలోని 13 నియోజకవర్గాలలో కేవలం 4 స్థానాలలో మాత్రమే కాంగ్రెస్కు విజయావకాశమున్నది. రాష్ట్రీయ లోక్తాంత్రిక్ పార్టీతో పొత్తు పెట్టుకోవడంతో పాటు చివరి క్షణంలో భారత్ ఆదివాసీ పార్టీతో ఒక అవగాహనకు వచ్చినందున మరో మూడు సీట్లను కూడా కాంగ్రెస్ గెలుచుకోవచ్చు. మొత్తం మీద బీజేపీ మరో 3 నుంచి 5 సీట్లను కోల్పోయే అవకాశమున్నది. మహారాష్ట్రలో ఈ సార్వత్రిక ఎన్నికలు ఐదు విడతలుగా జరగనున్నాయి. సిట్టింగ్ ఎంపీలలో అత్యధికులు, గణనీయమైన సంఖ్యలో ఎమ్మెల్యేలు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు చెందినవారే కావడం గమనార్హం. ముఖ్యమంత్రి ఏక్నాథ్ శిండే నాయకత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తమ మాతృ పార్టీ పేరు, చిహ్నాన్ని స్వాయత్తం చేసుకోవడంలో సఫలమయ్యాయి. ఈ రెండు పార్టీల మాతృపార్టీలు ఇప్పుడు శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే), ఎన్సీపీ%-%శరద్చంద్ర పవార్ అనే కొత్త పేర్లతో వ్యవహరింపబడుతున్నాయి. మాతృపార్టీల కార్యకర్తల్లో అత్యధికులు ఈ రెండు పార్టీల పక్షానే ఉన్నారు. అలాగే ఓటర్లు కూడా. గత అసెంబ్లీ ఎన్నికలలో శివసేన, ఎన్సీపీలకు లభించిన ఓట్లు సమాన స్థాయిలో చీలిపోతే బీజేపీ, దాని మిత్రపక్షాలు నేడు పోలింగ్ జరగనున్న 8 సీట్లలో మూడింటిని కోల్పోతాయి. వంచిత్ బహుజన్ అఘాది ఈ రెండో విడత ఎన్నికలలో 6 స్థానాలలో పోటీ చేస్తోంది. 2019లో కంటే ఇప్పుడు వీబీఏ బలహీనంగా ఉన్నప్పటికీ పలు స్థానాలలో ఇండియా కూటమికి చెప్పుకోదగిన నష్టాన్ని కలిగించే అవకాశమున్నది. మొత్తం మీద మహారాష్ట్రలో ఈ విడత ఎన్నికలలో ఇండియ కూటమి పరిమిత లబ్ధిని మాత్రమే పొందగలదు. ఇతర రాష్ట్రాలలో నేడు పోలింగ్ జరగనున్న కొద్ది నియోజకవర్గాలలో కూడా బీజేపీకి స్వల్ప నష్టం జరిగే అవకాశమున్నది. ఛత్తీస్గఢ్లో నేడు పోలింగ్ జరగనున్న మూడు నియోజకవర్గాలలోను కాంగ్రెస్ గెలిచే అవకాశమున్నది. పశ్చిమ బెంగాల్లోని ఉత్తర బెంగాల్ ప్రాంతపు మూడు నియోజకవర్గాలలో బీజేపీ ఒక ప్రధాన పోటీదారుగా ఉన్నది. గత అసెంబ్లీ ఎన్నికలలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈ మూడు నియోజకవర్గాలలో రెండిటిపై పూర్తి పట్టును సాధించింది. బిహార్లో ముస్లిం జనాభా అత్యధికంగా ఉన్న సీమాంచల్, భాగల్పూర్ ప్రాంతాలలో నేడు పోలింగ్ జరగనున్నది. ఈ ప్రాంతాలలోని పూర్ణియా నియోజకవర్గంలో ఇండియా కూటమి అంతర్గత విభేదాలు దానికి ప్రతికూలంగా పరిణమించే అవకాశమున్నది. ఇక కిషన్గంజ్ నియోజకవర్గంలో ఎఐఎమ్ఐఎమ్ నుంచి ఇండియాకు గట్టి సవాల్ ఎదురవుతున్నది. పశ్చిమ యూపీలో నేడు పోలింగ్ జరగనున్న ఎనిమిది నియోజకవర్గాలలో ఎస్పీ%-% కాంగ్రెస్ కంటే బీజేపీ%-%ఆర్ఎల్డీకే స్పష్టమైన ఆధిక్యత ఉన్నది. అయితే రెండు అంశాలు బీజేపీకి ప్రతికూలంగా పరిణమించవచ్చు.

# కింగ్ఫిషర్ బీర్లు దొరకట్లేదు.. ఆదుకోండి మహాప్రభో!!




వేసవి కాలంలో మందుబాబులు బీర్లు తాగడానికే ఎక్కువ మొగ్గు చూపుతారు. ముచ్చెమటలు పట్టించే ఈ వేడి వాతావరణంలో చల్లని బీర్లు తాగితే.. హాయిగా ఉంటుందని వాళ్లు భావిస్తారు. అందుకే.. వేసవిలో బీర్ల కోసం మద్యం షాపుల ముందు క్యూ కట్టేస్తారు. బహుశా ఇలా ఎగబడటం వల్లనో లేక మరే ఇతర కారణమో తెలీదు కానీ..దీంతో ఈ మండుటెండల్లో దాహం తీర్చుకోవడానికి జనాలు ఇబ్బందులకు గురవుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ వేసవిలో కింగ్ఫిషర్ లైట్ బీర్లు పెద్దగా అందుబాటులో లేవు. తెలంగాణ రాష్ట్రంలో వాటి కొరత ఏర్పడింది. ఎక్కడో కొన్ని షాపుల్లో మాత్రమే కొద్దిమొత్తంలో దొరుకుతుంటే.. మిగతా షాపుల్లో మాత్రం లేవు. ఈ నేపథ్యంలోనే మందుబాబులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బీర్ల కొరతపై మంచిర్యాలలోని తాగుబోతుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. సరిపడా బీర్లను అందుబాటులో ఉంచాలని కోరారు. వ్యాపారులే బీర్ల కొరతను సృష్టిస్తున్నారని.. ఖరీదైన బీర్ల విక్రయాల్ని పెంచుకోవడం కోసమే లైట్ బీర్లను మార్కెట్లోకి తీసుకురావడం లేదని అనుమానం వ్యక్తం చేశారు. బీర్ల కొరతను సృష్టిస్తున్న వ్యాపారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యాపారులు సిండికేట్గా మారి లైట్ బీర్లను అమ్మడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఆదాయం తీసుకురావడంలో మందుబాబుల పాత్ర ఎంతో కీలకమైందని, అలాంటి తమను ఆదుకోవాలని, కింగ్ఫిషర్ లైట్ బీర్లను అందుబాటులోకి తేవాలని కోరారు. కొన్ని రోజులుగా మంచిర్యాలలో కేఎఫ్ లైట్ బీర్లు ఏ షాప్లో గానీ, బార్లలో గానీ లభ్యం కావడం లేదని.. దీంతో ఈ మండుటెండల్లో దాహం తీర్చుకోవడానికి జనాలు ఇబ్బందులకు గురవుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

# జల పరీక్ష.. ఆరోగ్య రక్ష.......!

## - తాగునీటికి నాణ్యత పరీక్షలు

## - కలుషిత నివారణకు సర్కార్ చర్యలు




**జఫర్గడ్ :** మనం రోజువారీ తాగే నీ రు పరిశుభ్రంగా లేకపోతే అనేక రోగాలు వచ్చే అవకా శం ఉంటుంది. స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం అమల్లోకి తెచ్చింది. కానీ పైపులైన్లు, గేట్వాల్వ్ లీకేజీలు, నీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయకపోవడం వం టి కారణాల వల్ల శుద్ధజలం కలుషితమవుతోంది. దీని కి తోడు కొన్ని చోట్ల బోర్లు, చేతిపంపులు, రక్షిత మంచినీటి బావుల నుంచి ట్యాంకులకు నీటిని నేరుగా సరఫరా చేస్తున్నారు. వేసవి నేపథ్యంలో భూగర్భ జలాలు అడుగంటుతూండడంతో బోర్లు, బావుల్లో నీరు కలుషితమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో తాగునీరు కలుషితం కాకుండా స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అం దించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నీటి నా ణ్యత తెలుసుకునేందుకు నీటి పరీక్షల నిర్వహణ ప్రక్రియకు జిల్లాలో ఇటీవల శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందుకు అవసరమైన కిట్లను (క్లోరోస్కోప్ కిట్లు) సంబంధిత అ?ధికారులు ఆయా గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. నీటి పరీక్షలు ఏ విధంగా చేయాలో గ్రామీణ నీటి సరఫరా విభాగం, మిషన్ భగీరథ అధికారులు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో కార్యదర్శులు నాణ్యత పరీక్షలు చేస్తున్నారు. జిల్లాలోని 12 మండలాల పరిధిలో మొత్తం 281 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాల జనాభా మొత్తానికి స్థానికంగా ఉండే నీటి ట్యాంకులు, ప్రత్యేకంగా నిర్మించిన ట్యాంకుల ద్వారా మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతోంది. అయితే ట్యాంకులను ప్రతి నెలా మూడు సార్లు శుభ్రం చేయాల్సి ఉండగా, చాలా చోట్ల నిర్లక్ష్యం చేస్తున్నారు. అలాగే తరచూ ఏదో ఒక చోట పైపుల లీకేజీ జరుగుతోంది. ఫలితంగా అపరిశుభ్ర నీరు సరఫరా అవుతున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. ఈ నేపథ్యంలో నీటి నాణ్యతను పరీక్షించేందుకు ప్రతీ గ్రామ పంచాయతీకి ఒక క్లోరోస్కోప్ కిట్ చొప్పున అందజేశారు.

# పతంజలి 10 దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్స్ రద్దు




డెహ్రాడూన్ : పతంజలికి చెందిన 10 దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్స్ రద్దయింది. ఉత్తరాఖండ్ డ్రగ్ లైసెన్సింగ్ అథారిటీ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వాణిజ్య ప్రకటనలు ఇచ్చారని నిర్ధరణ అయిన నేపథ్యంలో ఈ మేరకు చర్యలు తీసుకుంది. వాణిజ్య ప్రకటన విషయంలో 'డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ యాక్ట్', 'డ్రగ్స్ అండ్ కాస్మెటిక్ యాక్ట్'ను పతంజలి ఉల్లంఘించినట్లు అథారిటీ నిర్ధారించింది. ఉత్పత్తులకు సంబంధించి ప్రచారం చేసిన ప్రయోజనాలపై ఆధారాలను సమర్పించడంలో విఫలమైనట్లు తెలిపింది. అలాగే తమ వాదనను సమర్థించుకుంటూ ఇచ్చిన సమాధానం కూడా సంతృప్తికరంగా లేదని స్పష్టం చేసింది. ఆధునిక వైద్య విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ.. పతంజలి సంస్థపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి విదితమే. దానిపై విచారణ జరిపిన న్యాయస్థానం-అసత్య, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని హెచ్చరించింది. ఇకపై అలాంటివేవీ ఉండబోవని అప్పట్లో సంస్థ తరపు న్యాయవాది కోర్టుకు హామీ ఇచ్చారు.

## ఝూర్‌గ్రామ్‌లో సోనా మణి ముర్మ..



తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మావోయిస్టులు సృష్టించిన భీభత్సానికి గత దశాబ్దన్నర కాలంలో డజన్ల కొద్దీ సిపిఎం కార్యకర్తలు అమరులైన నేల ఝూర్‌గ్రామ్. బెంగాల్‌లో వామపక్ష కూటమి పాలనను పడగొట్టడానికి ప్రణాళికాబద్ధమైన ఎత్తుగడలను ప్రారంభించిన ప్రాంతం. ఇక్కడ టిఎంసి భయోత్పాతాన్ని ప్రతిఘటిస్తూ లోక్‌సభ ఎన్నికల్లో వామపక్ష కూటమి గట్టి ఉధృత ప్రచారం నిర్వహిస్తోంది. షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేసిన నియోజకవర్గమైన ఝూర్‌గ్రామ్ నుండి వామపక్ష అభ్యర్థి సోనా మణి ముర్మ పోటీ చేస్తున్నారు. ఆమె ఎర్ర జెండాలతో నిర్వహిస్తున్న వీర కవాతు స్థానిక ప్రజలను ఆకర్షిస్తోంది. ప్రజా కార్యకర్త, రేడియో జాకీ అయిన సోనామణి, సంతాల్, బెంగాలీ, హిందీ భాషలలో అనర్గళంగా మాట్లాడి గిరిజనులు, గిరిజనేతరులు అనే తేడా లేకుండా అభిమానం సంపాదించుకున్నారు. ఎన్నో హక్కుల పోరాటాల్లో పాల్గొన్నారు. వామపక్ష కూటమి కార్యకర్తలు, నాయకులు సోనామణి విజయం కోసం ఉత్సాహంగా, జోరుగా ప్రచారం చేస్తున్నారు. బిజెపి నుంచి ప్రణత్ తుట్టే, టిఎంసి నుంచి జోరన్, ఇతర ప్రధాన అభ్యర్థులు ఇక్కడ బరిలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో మే 25న ఎన్నికలు జరగనున్నాయి.

## కృష్ణానగర్‌పై జాతీయస్థాయి దృష్టి



పశ్చిమబెంగాల్‌లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ఆకర్షి స్తున్న నియోజక వర్గాల్లో నదియా జిల్లాలోని కృష్ణా నగర్ ఒకటి. పార్ల మెంట్‌లో ప్రశ్నలు లేవనె త్తడంలో నైతికత ప్రదర్శిం చలేదన్న ఆరోప ణలతో లోక్‌సభ సభ్యత్వం కోల్పోయిన టిఎంసి ఎం.పి. మహువా మొయిత్రా మళ్లీ ఇక్కడ పోటీ చేస్తున్నారు. లోక్‌సభ నుంచి బహిష్కృతురాలైన వెంటనే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆమెను కృష్ణానగర్ అభ్యర్థిగా ప్రకటించారు. అక్కడి నుంచే లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని మమత ప్రారంభించారు. బిజెపి అభ్యర్థిగా రాజ కుటుంబానికి చెందిన అమృతా రారు పోటీ చేస్తున్నారు. బెంగాల్ నవాబ్ సిరాజ్ ఉద్ దౌలాకు వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో కలిసి కుట్ర పన్నిన దివంగత రాజా కృష్ణచంద్ర రారు వారసత్వం అమృతకు ఉందని టిఎంసి ఆరోపిస్తోంది. ఈ విషయంపై ఆందోళన చెందవద్దని ప్రధాని నరేంద్ర మోడీ అమృతారారుకి ఫోన్ చేసి నచ్చచెప్పినట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో లెఫ్ట్ ఫ్రంట్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఎస్ఎం సాది (సిపిఎం) కృష్ణానగర్‌లో పోటీ చేయడంతో టిఎంసి, బిజెపిల లెక్కలు తప్పే అవకాశం ఉందని నియోజకవర్గంలో చర్చ జరుగుతోంది. దీంతో ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. రైతులు, సాధారణ కూలీలు ఉండే కృష్ణానగర్‌లో దాదాపు సగం మంది మైనారిటీ వర్గాలకు చెందినవారే. సిపిఎం అభ్యర్థి సాదీ ప్రచారం జోరుగా సాగుతోంది. రోడ్ షోలతోపాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

## ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటాం...

న్యూఢిల్లీ : బీజేపీపైనా, ఆ పార్టీ ప్రధాన ప్రచారకర్తలపైనా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) చేసిన పలు ఫిర్యాదులపై కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) సానుకూలంగా స్పందించింది. ఫిర్యాదులను పరిశీలించి నిబంధ నలు ఉల్లంఘించిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు సుభాషిణీ అలీ, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మురళీధరన్ సోమవారం సాయంత్రం 3.30 గంటల ప్రాంతంలో న్యూఢిల్లీలోని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధానకార్యాలయానికి వెళ్లి ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లతో సమావేశమయ్యారు. బీజేపీ అధ్యక్షులు, ఆ పార్టీకి చెందిన ఇరత ప్రచారకర్తలపై సిపిఎం ఫిర్యాదులపై ఎన్నికల సంఘానికి వివరించారు. ముఖ్యంగా మత ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా బీజేపీ నేతలు పదేపదే విద్వేష ప్రసంగాలు చేస్తుండటంపైనా, అవాస్తవాలను చెబుతూ ప్రజలను చీల్చి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ పన్నుతున్న కుయుక్తులపైనా ఎన్నికల కమిషనర్ల వద్ద సీపీఐ(ఎం) ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు వాస్తవాలను తొక్కిపెట్టి అవాస్తవాలను ప్రచారం చేస్తూ బీజేపీ విద్వేష పూరిత కుట్రలకు వంత పాడుతున్న కొన్ని టీవీ వార్తా ఛానెళ్లు, మీడియా సంస్థల పాత్రపైన కూడా సీపీఐ(ఎం) నేతలు ఎన్నికల సంఘం ఆందోళన వెలిబుచ్చారు.



ఇలాంటి నేతలపైనా, సంస్థలపైనా కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించింది. ఈ ఫిర్యాదుల పట్ల ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించిందని, ఉల్లంఘనలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకుంటామన్న హామీ ఇచ్చిందని ఈసీలతో సమావేశం అనంతరం సీపీఐ(ఎం) నేతలు పేర్కొన్నారు.


## పాలస్తీనాకు సంఘీభావంగా వెల్లువలా విద్యార్థుల ఉద్యమం....!



న్యూయార్క్ : పాలస్తీనాకు సంఘీభావంగా అమెరికా యూనివర్సిటీల్లో గత రెండు వారాలుగా కొనసాగుతున్న విద్యార్థుల ఉద్యమం ఇప్పుడు యూరప్, ఆస్ట్రేలియాల్లోని యూనివర్శిటీలకు కూడా విస్తరించింది. ఈ ఉద్యమాల వెల్లువను చూసి బెంబేలెత్తుతున్న ఆయాదేశాల్లోని ప్రభుత్వాలు వీటిపై ఉక్కుపాదం మోపుతున్నాయి. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతను ఆపాలని, అమెరికన్లు పన్నుల రూపంలో చెల్లించన డబ్బును దురాక్రమణ దారు ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, సాయం రూపంలో మళ్లించే విధానానికి స్వస్తి పలకాలని కోరుతూ విద్యార్థులు యూనివర్సిటీ కేంపస్‌లలో గుడారాలు వేసుకుని ఆందోళన సాగిస్తున్నారు. పోలీసు అణచివేత చర్యలను కూడా లెక్క చేయకుండా ప్రపంచవ్యాప్తంగా ఈ ఆందోళనలు విస్తరిస్తున్నాయి.. ఈ దాడులు, యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహుపై దేశీయంగా, అంతర్జాతీయంగా కూడా ఒత్తిడి పెరుగుతోంది. ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులపై పోలీసులు అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా అమెరికన్ యూనివర్శిటీల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. న్యూయార్క్ నుండి కాలిఫోర్నియా వరకు ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని చోట్ల వర్శిటీలను మూసివేసి, ఆందోళనా శిబిరాలను తొలగించారు. అమెరికా కేంపస్‌ల వ్యాప్తంగా గత రెండు వారాల్లో 900మందికి పైగా ఆందోళనకారులను అరెస్టు చేశారు. అమెరికా కేంపస్‌ల్లో ఎక్కడబడితే అక్కడ మూకుమ్మడి అరెస్టుల దృశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. అమెరికాలో మొత్తంగా 75చోట్ల కాలేజీ కేంపస్‌ల్లో ఆందోళనా శిబిరాలు వేసి విద్యార్థులు నిరసనలు తెలియచేస్తున్నారు. వాషింగ్టన్ యూనివర్శిటీ కేంపస్‌లో అరెస్టయిన వారిలో తాము వున్నామని గ్రీన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి జిల్ స్టెయిన్ తెలిపారు. వాషింగ్టన్ డిసి, కాలిఫోర్నియా, పిట్స్‌బర్గ్, బోస్టన్, మసాచుసెట్స్‌ల్లో కూడా పలువురు అరెస్టయ్యారు. కనెక్టికట్‌లోని యేలె యూనివర్శిటీలో వెయ్యి మందికి పైగా విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. చికాగో ఏరియాలో కూడా వేలాదిమంది ప్రదర్శనలో పాల్గొన్నారు.

## పన్నూ హత్యకు రా మాజీ అధికారి విక్రమ్ కుట్ర

అమెరికా గడ్డపై ఖలిస్తాన్ అనుకూల ఉద్యమ నాయకుడు గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ హత్యకు భారత ప్రభుత్వ అధికారి ఒకరు కుట్ర పన్నారని అమెరికా అధికారులు ఆరోపించిన వ్యక్తి పేరును వాషింగ్టన్ పోస్ట్ తన తాజా రిపోర్టులో వెల్లడించింది. పన్నూ హత్యకు కుట్ర పన్నింది రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా) మాజీ అధికారి విక్రమ్ యాదవ్ అని తెలిపింది. పన్నూ హత్యకు కుట్ర జరుగుతున్న సమయంలో రా చీఫ్‌గా ఉన్న సమంత్ గోయల్ తీవ్ర ఒత్తిడిలో ఉండేవారని కూడా వాషింగ్టన్ పోస్ట్ వెల్లడించింది. 'విదేశాల్లో ఉన్న సిక్కు ఉగ్రవాదులను అంతం చేయాలని గోయల్‌పై తీవ్ర ఒత్తిడి ఉండేది' అని పత్రిక తెలిపింది. విదేశాల్లో ఉన్న సిక్కు నాయకులను అంతం చేయడానికి రా చేస్తున్న కుట్రల గురించి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌కు సమాచారం తెలిసే ఉంటుందని కూడా పత్రిక పేర్కొంది. అమెరికా గడ్డపై పన్నూ హత్యకు ఒక గుర్తు తెలియని భారత అధికారి కుట్ర పన్నాడని గత ఏడాది నవంబర్‌లో అమెరికా ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. వారి వాదనల ప్రకారం పన్నూను హత్య



చేయడానికి ఒక కిల్లర్‌ను ఏర్పాటు చేసే బాధ్యతను విక్రమ్ యాదవ్‌కు అతనిపై అధికారులు అప్పగించారు. విదేశాల్లో ఉన్న సిక్కు నాయకులను అంతం చేయడానికి మోడీ ప్రభుత్వం 'రా'ను ఒక ఆయుధంగా వినియోగించుకుందని వాషింగ్టన్ పోస్ట్ ఆరోపించింది.

## విశ్వగురువు పాలనలో శ్రామికుల దుస్థితి!

వ్యవసాయ శ్రామికుల నిజ వేతనాలలో కాని, తక్కిన గ్రామీణ కార్మికుల నిజ వేతనాలలో కాని 2014-2023 మధ్య పదేళ్ళ కాలంలో ఎటువంటి వాస్తవ పెరుగుదలా నమోదు కాలేదన్న వాస్తవాన్ని అనేకమంది అధ్యయనకారులు చేసిన తాజా పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. వ్యవసాయ శ్రామికుల వినిమయ సూచీని, గ్రామీణ శ్రామికుల వినిమయ సూచీని పరిగణనలోకి తీసుకుని, ఆ సూచీలలో వచ్చిన ధరల పెరుగుదలకు అనుగుణంగా గ్రామీణ శ్రామికుల వేతనాలలో పెరుగుదల వచ్చిందా అన్న విషయాన్ని వారు పరిశోధించారు. ఐతే ఇక్కడో సమస్య ఉంది. ఆ రెండు సూచీలూ 1986-87 సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుని రూపొందించినవి. అంటే, 1986-87 నాటికి, దాదాపు 40 ఏళ్ళ క్రితం నాటి, వినిమయం ఉండిన తీరునే ఇప్పుడు కూడా ఉంటుందన్న ప్రాతిపదికన లెక్కలు వేసినవి. కాని, ఈ 40 సంవత్సరాల కాలంలోనూ ప్రజల వినిమయంలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ మార్పుల్ని పరిగణనలోకి తీసుకోకపోతే ఈ తరగతుల ప్రజల మీద ధరల పెరుగుదల ప్రభావం ఎంత మోతా దులో ఉందో సరైన అంచనాకు రాలేము. అందుచేత సమీప కాలంలోని వినిమయ ధోరణుల్ని వ్యక్తం చేసే ప్రాతిపదికను ఎంచుకోవడం మంచిది. ఐతే ప్రభుత్వం 2010 ప్రాతిపదికన కొత్త సూచీని రూపొందించింది. శ్రామికుల వేతనాల మీద ధరల పెరుగుదల వాస్తవ ప్రభావం ఎంత ఉంటుందో, దానికన్నా తక్కువ చేసి చూపించడం దీని వెనుక ప్రధాన ఉద్దేశం. ఐనప్పటికీ ఆ 2010నే ప్రాతిపదికగా తీసుకుని చూస్తే అప్పుడు కూడా గ్రామీణ శ్రామికుల నిజ వేతనాలలో పెరుగుదల ఏమీ లేదు సరికదా స్వల్ప తగ్గుదల నమోదైంది. ఉదాహరణకి, 2014-2023 మధ్య కాలంలో పొలాలను దున్నే శ్రామికుల నిజవేతనాలు 2.7 శాతం తగ్గిపోయాయి. ఇదేమాదిరిగా తక్కిన వ్యవసాయ పనులకు చూసినా, తగ్గుదలే కనిపిస్తోం ది తప్ప పెరుగుదల లేదు. దీనిని బట్టి గత దశాబ్ద కాలంలో గ్రామీణ శ్రామికుల నిజవేతనాలు తగ్గిపోయినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ప్రభుత్వం తీరును కొట్టొచ్చినట్టు చూపించే విషయం ఇది. గతంలో ఏ ప్రభుత్వమూ జిడిపి వృద్ధి రేటు గురించి మోడీ ప్రభుత్వం చేసినంత ప్రచారం, హడావుడి చేయలేదు. నిజానికి ఈ జిడిపి కూడా గత ప్రభుత్వాల కాలంతో పోల్చితే మోడీ హయాంలో తక్కువ వృద్ధిరేటునే నమోదు చేసింది. ఎప్పుడు చూసినా భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరుతోందంటూ మోడీ వల్లిస్తున్నారు. అతడి భజన బృందాలైతే ఇప్పటికే ఆ 5 లక్షల కోట్ల స్థాయిని దాటేసిందని భావిస్తున్నారు. ఈ జిడిపి వృద్ధి వ్యామోహంలో ఉన్న మోడీ ప్రభుత్వానికి ఈ దేశ జనాభాలో అత్యంత పేదలుగా ఉన్న తరగతి-అంటే, గ్రామీణ శ్రామికుల జీవన ప్రమాణాలు వాస్తవంగా దిగజారిపోతున్నాయి అన్న వాస్తవం కనిపించడంలేదు. అంతే కాదు, అధ్యయన బృందం మరొక విషయాన్ని కూడా నిర్ధారించింది. 2014 నాటికే అమలులో ఉన్న ప్రజా పంపిణీ వ్యవస్థ, గ్రామీణ ఉపాధి హామీ పథకం, గర్భిణీ స్త్రీల సంరక్షణ పథకం, సామాజిక భద్రతా పింఛన్లు, అంగన్వాడీ పథకం, మధ్యాహ్న భోజన పథకం వంటి 5 సంక్షేమ పథకాలను ఎన్డీయే ప్రభుత్వం దెబ్బ తీసింది. 2011 తర్వాత జనాభా లెక్కల సేకరణ జరగలేదు. బిజెపి ప్రభుత్వం దానిని నిలిపివేసింది. దానివలన కొత్తగా జనాభాలో ఈ కాలంలో చేరిన కోట్లాదిమంది నిరుపేదలు ప్రభుత్వ లెక్కల్లో లేరు. వారందరికీ ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రయోజనాలు అందడం లేదు. ఉపాధి హామీ పథకం కింద చెల్లించే వేతనాలలో పెరిగిన ధరలకు అనుగుణంగా ఏ విధమైన పెరుగుదలా లేదు. పైగా చేసిన పనులకు చెల్లించవలసిన వేతనాల బకాయిలే నెలల తరబడి పేరుకుపోయాయి. కేంద్ర ప్రభుత్వం వృద్ధులకు చెల్లించే పింఛను ఎప్పటినుంచో ఆ రూ.200 దగ్గరే నిలిచిపోయింది. గర్భిణీ స్త్రీలకు వర్తించే సంక్షేమ పథకం ఒక బిడ్డ వరకు మాత్రమే పరిమితం చేశారు. అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకాలకు బడ్జెట్ కేటాయింపుల్లో 40 శాతం కోత పెట్టారు. మొత్తంగా చూసుకుంటే మోడీ పాలనాకాలంలో గ్రామీణ శ్రామికుల నిజవేతనాలు తగ్గిపోవడమే కాక, వారికి వర్తించే సంక్షేమ పథకాలలో కూడా కోతలు పడ్డాయి. కరోనా కాలంలో ప్రతీ కుటుంబానికి 5 కిలోల ఉచిత బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టిన మాట నిజం. అది నేటికీ కొనసాగుతోంది. ఐతే దాని వలన కలిగే ఫలితం చాలా స్వల్పం. వేతనాల తరుగుదల, సంక్షేమంలో కోత ప్రభావం చాలా ఎక్కువ. నిజానికి స్వతంత్రం వచ్చిన తర్వాత, గ్రామీణ శ్రామికుల నిజవేతనాల్లో ప్రతీ ఏడూ ఎంతో కొంత పెరుగుదల ఉంటూ వచ్చింది. 2014-15 నుంచీ మాత్రం అది తిరుగు ముఖం పట్టింది. కొంతకాలం ఏ పెరుగుదలా లేకుండా స్తబ్దంగా ఉండి, చివర్లో ఏకంగా తగ్గడం ప్రారంభించింది. మోడీ ప్రభుత్వం పలు అవకతవక ఆర్థిక విధానాలను అనుసరించింది. పెద్ద నోట్ల రద్దు అటువంటి చర్యల్లో ఒకటి. దాని వినాశకర ప్రభావం గ్రామీణ పేదలమీద ఆ తర్వాత కాలంలో స్పష్టంగా కనిపించింది. అదే మాదిరిగా జిఎస్‌టి ని ప్రవేశపెట్టడం కూడా మరో చర్య. దానివలన చిన్న ఉత్పత్తి వ్యవస్థలమీద చాలా ప్రతికూల ప్రభావం పడింది. దాని ఫలితంగా నిరుద్యోగం కూడా పెరిగింది. దాని వలన నిజవేతనాలలో పెరుగుదల లేకుండా పోయింది. కోవిడ్-19 కాలంలో విధించిన దారుణమైన లాక్‌డౌన్ మరొక వినాశకర చర్య. దీని ఫలితంగా ఉత్పత్తి పూర్తిగా దెబ్బ తింది. నిరుద్యోగం పెరిగింది. నిజవేతనాలు ఎక్కువ మోతాదులో పడిపోయాయి. ఐతే, అంతకు ముందు నుండే (అంటే, 2014 నుండీ) గ్రామీణ శ్రామికుల వేతనాలలో పెరుగుదల లేకుండా పోవడానికి కారణం ఏమిటి? నయా ఉదారవాద వ్యవస్థలో తలెత్తిన ఆర్థిక సంక్షోభం దీనికి ప్రధాన కారణం. 2008లో అమెరికాలో బద్దలైన రియల్ ఎస్టేట్ బుడగ ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపించింది. ఐతే, అప్పటికి అధికారంలో ఉన్న యుపిఎ ప్రభుత్వం ప్రభుత్వ వ్యయాన్ని పెంచే దిశగా కొన్ని చర్యలు తీసుకుంది. దానివలన ఆ సంక్షోభ ప్రభావం మన దేశం మీద తక్కువగా పడింది.


# మధుమేహులు మామిడికాయలు తినాలంటే...!




వేసవి మొదలైంది అంటే చాలు ఎండ,వేడిమి చూసి ప్రజలు ఎంతగా భయపడతారో,అంతే ఆత్రుతగా మామిడిపళ్ళు వస్తాయని కూడా ఎదురు చూస్తూ ఉంటారు.మామిడిపళ్ళను చిన్నాపెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ చాలా ఇష్టంగా తింటారు.మామిడి కాయను పండ్లకే రారాజు అని ఊరికే అంటారా.కానీ డయాబెటిస్తో బాధపడేవారు మాత్రం మామిడికాయ తినాలా..వద్దా..అని మాత్రం తటపటాయిస్తూ ఉంటారు. వారు మామిడి పండ్లు తినాలంటే కొన్ని రకాల జాగ్రత్తలు పాటిస్తే చాలని,సంవత్సరానికి ఒకసారి వేసవికాలంలో దొరికే మామిడి పళ్ళను చక్కగా ఎంజాయ్ చేయొచ్చు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.మరి ఆ జాగ్రత్తలు ఏంటో మనము తెలుసుకుందాం పదండి.. మధుమేహంతో బాధపడేవారు పండ్లల్లో గ్లైసమిక్ ఇండెక్స్ లెవెల్స్ ని బట్టి తీసుకోవాల్సి వస్తుంది.ఏ పండులో అయితే గ్లైసమిక్ ఇండెక్స్ 55 కన్నా తక్కువగా ఉంటుందో,ఆ పండ్లను నిర్మొహమాటంగా,నిర్భయంగా తీసుకోవచ్చు.ఇలాంటి కోవలోకి వస్తుంది మామిడిపండు.సాధారణంగా మామిడి పండుకు గ్లైసమిక్ ఇండెక్స్ 50 నుంచి 53 వరకు ఉంటుంది.ఈ పండ్లను వారు తక్కువ మోతాదులో తీసుకోవడం చాలా ఉత్తమం. మరియు ఈ పండును తీసుకునే సమయంలో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉన్న ఆహారాలను మాత్రమే తీసుకోవాలి.ఎందుకంటే కార్బోహైడ్రేట్స్ తో కలిపి మామిడి పండును తీసుకోవడంతో,వారిలో షుగర్ లెవెల్స్ పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మరియు మామిడి పండు తినాలి అనుకుంటే,పగటి సమయంలో తినడమే ఉత్తమం.ఎందుకంటే ఇందులో ఉన్న కార్బోహైడ్రేట్స్ రిలీజ్ చేసే శక్తి పగటిపూట ఈజీగా ఖర్చవుతుంది కనుక. మామిడిపళ్ళను సహజ పద్ధతిలో పండించిన వాటిని ఎంచుకోవడం ఉత్తమం.ఎందుకంటే ఇందులో వాడిన కెమికల్స్ ప్రతి ఒక్కరికి హాని కలిగిస్తాయి.మరీ ముఖ్యంగా మదుమేహులు వీటి నుంచి దూరంగా ఉండటం చాలా మంచిది. మామిడి పండ్లను రెండు ముక్కల కంటే ఎక్కువగా తీసుకోకూడదు.మరియు జ్యూస్ రూపంలోను,చక్కర వేసిన ముక్కలు అసలే తీసుకోకూడదు.

## చెవి నొప్పికి ఇంట్లోనే పరిష్కారం......

చెవి నొప్పి, పన్ను నొప్పి వస్తే భరించడం కష్టమే. ఇక చెవి నొప్పి అయితే మరింత బాధ పెడుతుంది. కొన్ని సార్లు ఈ నొప్పి ఇలా వచ్చి అలా వెళ్లిపోతుంది.కానీ కొన్ని సార్లు మాత్రం రింగింగ్ అనే శబ్దం చేస్తూ ఇబ్బంది పెడుతుంటుంది. ఇలా మీకు వినిపిస్తే మీ చెవి ఇన్ఫెక్షన్ కు గురి అయినట్టే. అంతేకాదు మీ చెవిలో బ్యాక్టీరియా చేరినట్టే అని అర్థం చేసుకోండి. దీని వల్లనే ఇన్ఫెక్షన్ వస్తుంది. ఈ చెవి ఇన్ఫెక్షన్ ను ముందుగానే తెలుసుకొని ఇంట్లోనే కొన్ని చిట్కాలు పాటిస్తే సరిపోతుందట. ఇంతకీ అవేంటి అంటే..చేతులను శుభ్రంగా ఉంచుకోవాలి. వీటి ద్వారా బ్యాక్టీరియా, వైరస్ లు ఎక్కువగా వ్యాపిస్తాయి. ముక్కు, నోటిని తాకాలి అనుకుంటే ముందుగా చేతులను కచ్చితంగా సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోరు ముక్కు ను కూడా టిష్యూ తో అడ్డం పెట్టుకోవాలి. సమయానికి టిష్యూ దగ్గర లేకపోతే చేతులు అడ్డం పెట్టి చేతులు శుభ్రంగా కడుక్కోండి. ధూమపానం వల్ల చెవి నొప్పి వస్తుందట. దీని వల్ల యూ స్టేషియన్ ట్యూబ్ లను చికాకు పెడతాయి. దీని వల్ల చెవి ఇన్ఫెక్షన్ కు గురి అవుతుంది. పిల్లలకు న్యుమోకాకల్ టీకాలను వేయించాలి. దీని వల్ల చెవి నొప్పి రాదట. ఉన్నా కూడా తగ్గుతుంది. అంతేకాదు ఇన్ఫెక్షన్ తగ్గిస్తుంది ఈ టీకా. చిన్న పిల్లలకు బ్రెస్ట్ ఫీడింగ్ ఇవ్వడం వల్ల కూడా చెవి సమస్యలు తొలిగిపోతాయట. ఇందులో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది. దీని వల్ల చెవి ఇన్ఫెక్షన్ దూరం అవడమే కాదు ఇతర అనారోగ్య సమస్యలు కూడా దరి చేరవు. చెవులను ఎప్పుడు కూడా వెచ్చగా ఉంచుకోవాలి అంటారు నిపుణులు. చెవులను వెచ్చగా ఉంచడం వల్ల ఇన్ఫెక్షన్ లు రావు. వైరస్, బ్యాక్టీరియాలు చల్లని వాతావరణంలో బాగా



వృద్ధి చెందుతాయి. అందుకే వెచ్చదనం బెటర్. ఇక ఇయర్ డ్రాప్స్ ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. ఐబుప్రోఫెన్ లేదా ఎసిటమినోఫెన్ వంటి మందుల వల్ల పరిష్కారం ఉంటుంది కాబట్టి ఉపయోగించండి. కానీ ఒకసారి వైద్యులను సంప్రదించడం మంచిది అని గుర్తు పెట్టుకోండి.

## ఉదయాన్నే పెరుగు తింటే ఎన్ని ప్రయోజనాలో....




పెరుగు, మజ్జిగ రెండూ ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. పాలతో తయారు చేసే ఉత్పత్తులలో పెరుగు కూడా ఒకటి. ఇందులో ప్రోటీన్, కాల్షియం, విటమిన్ డి, ఇతర పోషకాలు ఉన్నాయి. పెరుగులో ఉండే పోషకాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. దీనితో పాటు రోగనిరోధక శక్తిని కూడా బలపరుస్తుంది. అలాగే చర్మం కూడా మెరుస్తూ ఉండటానికి సహాయపడుతుంది. పెరుగును బాగా చిలకడం ద్వారా మజ్జిగ తయారువుతుంది. వేసవిలో ఆర్ద్రీకరణకు ఇది ఉత్తమమైనదిగా భావిస్తారు. మజ్జిగ కూడా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతే కాదు రోజంతా రిఫ్రెష్గా ఉండేలా చేస్తుంది. అందుకే మీరు ఉదయం తీసుకునే ఆహారంలో మజ్జిగ, పెరుగు రెండింటినీ చేర్చుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ప్రోటీన్ మొత్తం : పెరుగులో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. అందుకే మీరు దీన్ని ఖచ్చితంగా మీ ఆహారంలో చేర్చుకోవాలి. ఇది మీకు తక్షణ శక్తిని కూడా అందిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది : వేసవి కాలంలో ప్రజలు తరచుగా జీర్ణ సమస్యలను ఎదుర్కొంటాయి. ఈ సమస్యను నివారించడానికి మీరు ఈ సీజన్లో మీ ఆహారంలో పెరుగును తప్పనిసరిగా చేర్చుకోవాలి.

**విటమిన్లు :** మంచి మొత్తంలో కాల్షియం, పొటాషియం, విటమిన్ బి పెరుగులో ఉంటాయి. ఇది ఎముకలు, చర్మానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**హైడ్రేషన్ :** మజ్జిగలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరం చాలా కాలం పాటు హైడ్రేషన్గా ఉంటుంది.

**విటమిన్లు :** విటమిన్ బి, విటమిన్ డి, కాల్షియం, మినరల్స్, పొటాషియం,మెగ్నీషియం సమృద్ధిగా మజ్జిగలో ఉంటాయి. ఈ పోషకాలన్నీ శరీరానికి చాలా మేలు చేస్తాయి.

## తిన్న వెంటనే నీరు తాగుతున్నారా.....?




రోజు కొన్ని అలవాట్లు ఉంటాయి. వాటి వల్ల ఆరోగ్యానికి కొన్ని సార్లు మేలు చేస్తే మరికొన్ని సార్లు చెడు జరుగుతుంది. మీరు చేసే చిన్న చిన్న తప్పులే మీ ఆరోగ్యాన్ని ఇబ్బంది పెడుతాయి. శాశ్వతంగా మీకు ఇబ్బంది కూడా జరుగుతుంది. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే అలవాటు మీలో చాలా మందికి ఉండవచ్చు. అదేంటి అనుకుంటున్నారా? అన్నం తిన్న తర్వాత మీరు నీరు తాగుతారా? ఇది ఎవరైనా చేస్తారు కదా అనుకుంటున్నారా? అయితే ఒకసారి ఇది చదివేసేయండి.ఏది తిన్నా కొందరు వెంటనే నీరు తాగుతుంటారు. స్వీట్లు తిన్నా, టీ, కాఫీలు తాగినా సరే వెంటనే నీరు తాగుతుంటారు. తినే కంటే ముందు, తిన్న తర్వాత నీరు తాగడం చాలా మందికి అలవాటు. అంతేకాదు కొందరు అన్నం తిన్న తర్వాత వెంటనే నీరు తాగుతుంటారు. కొందరు అన్నం తింటూ కూడా మధ్య మధ్యలో నీరును తాగుతుంటారు. కానీ ఇలా చేయడం చాలా ప్రమాదకరమైన అలవాటు అంటారు నిపుణులు. అన్నం తిన్న తర్వాత వెంటనే నీటిని సేవించవద్దట. ఇలా చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయట. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే అలవాటు మీలో చాలా మందికి ఉండవచ్చు. అదేంటి అనుకుంటున్నారా? అన్నం తిన్న తర్వాత మీరు నీరు తాగుతారా? ఇది ఎవరైనా చేస్తారు కదా అనుకుంటున్నారా? అయితే ఒకసారి ఇది చదివేసేయండి.ఏది తిన్నా కొందరు వెంటనే నీరు తాగుతుంటారు. స్వీట్లు తిన్నా, టీ, కాఫీలు తాగినా సరే వెంటనే నీరు తాగుతుంటారు. అన్నం తిన్న తర్వాత వెంటనే నీరును తాగకుండా 20 నుంచి 30 నిమిషాల తర్వాత నీటిని తాగాలట. అన్నం తిన్న తర్వాత తట్టుకున్నట్లు లేదా కచ్చితంగా తాగాలి అనిపిస్తే ఒక స్విప్ తాగి వదిలేయండి. కానీ కొందరు ఇక లైఫ్ లో వాటర్ దొరకవేమో అన్నట్టుగా ఒక రెండు గ్లాసులు తాగుతుంటారు. కానీ ఇలా చేయకుండా కాస్త వాటర్ మాత్రమే తీసుకోండి అంటూ సలహా ఇస్తున్నారు నిపుణులు. ఇక తిన్న వెంటనే నడస్తుంటారు కొందరు. నడకను కూడా పరుగులా చేస్తుంటారు. ఇలా కూడా చేయవద్దట. తిన్న తర్వాత నడవకుండా వజ్రాసనంలో కూర్చోవడం వల్ల చాలా లాభాలు ఉంటాయట. అయితే తిన్న ఆహారం జీర్ణం అవడం చాలా ముఖ్యం. కానీ తెలిసి తెలియక చేసే తప్పుల వల్ల ఆహారం జీర్ణం అవదు. అందులోని ఒక మిస్టేక్ తిన్న వెంటనే నీటిని తాగడం అంటారు నిపుణులు. మరి తెలుసుకున్నారు కదా ఇప్పటి నుంచి తిన్న తర్వాత వెంటనే ఎక్కువ నీటిని తీసుకోకండి. అర్జెంట్ అనిపిస్తే ఒక స్విప్ వేయండి.

## గుమ్మడి గింజల ప్రయోజనాలు...



ప్రస్తుతం తృణధాన్యాలను ఎక్కువగా తీసుకుంటున్నారు చాలామంది. పొద్దున మొలకల నుంచి రాత్రి స్నాక్స్ అంటూ ఏదో ఒకరకంగా వీటిని తీసుకుంటారు. డైట్ లో భాగం చేసుకుంటున్నారు వీటిని. వీటి వల్ల ఆరోగ్యం కూడా బాగుంటుంది. అయితే ఇలాంటి తృణధాన్యాలలో గుమ్మడి గింజలకు కూడా చాలా ప్రాధాన్యత ఉంది. ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, కొవ్వులు, మెగ్నీషియం, ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఒకసారి ఈ సూపర్ ఫుడ్ గురించి మరింత వివరంగా తెలుసుకుందాం. బరువు నియంత్రణ.. గుమ్మడి గింజలలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అంతే కాదు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది కాబట్టి మీ బరువు నియంత్రణలో ఉంటుంది. బరువు పెరగడాన్ని నియంత్రించడంలో ఇవి ఉపయోగపడుతాయి. భోజనం తర్వాత ఈ గుమ్మడి గింజలను తింటే కడుపు నిండుగా మారి అతిగా ఆహారం తినరు.మెండుగా మెగ్నీషియం.. ఇందులో మెగ్నీషియం మెండుగా ఉంటుంది. కండరాలు, నరాల పనితీరులో మెగ్నీషియం మంచి పాత్ర పోషిస్తుంది. కండరాల సంకోచాలను, న్యూరోట్రాన్స్మిట ర్ కార్యకలాపాలను నియంత్రించడంలో సహాయం చేస్తుంది. నాడి వ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. నొప్పులు, కండరాల తిమ్మిర్లు వంటి సమస్యలకు దూరంగా ఉండవచ్చు. ఆరోగ్యకరమైన కొవ్వులు.. గుమ్మడి గింజల్లో ఆరోగ్యకరమైన కొవ్వులను అందిస్తాయి. వీటి కొవ్వులో ఎక్కువగా మోనో అన్ శాచురేటెడ్, పాలీ అన్ శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయం చేస్తాయి.

## ఎండతో ఈ క్యాన్సర్.. తప్పక తెలుసుకోవాల్సిన విషయమిదీ




ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఎండలకు భయపడుతున్నారు. ఉదయం 8 నుంచి ఎండలు మొదలు అవుతున్నాయి. 9 తర్వాత ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటే వామ్మో అనాల్సిందే. అంతేకాదు ఇప్పుడు సన్ బర్న్ సమస్య కూడా పెరిగిపోయింది. దీన్ని తేలిగ్గా తీసుకోవద్దు అంటున్నారు నిపుణులు. సన్ బర్న్ వల్ల క్యాన్సర్ వచ్చే ముప్పు కూడా ఉందట. ఎవరైనా ఎక్కువ సేపు ఎండలో ఉంటే సూర్యుని కిరణాల రేడియేషన్ వల్ల చర్మ కణజాలం లోని డీఎన్ ఏ కు హాని కలుగుతుంది అంటున్నారు నిపుణులు. దీని వల్ల మ్యుటేషన్ అవుతుందట. ఆ తర్వాత క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందట. అందుకే ఎండలో పనిచేసే వారు జాగ్రత్తగా ఉండాలి. ఎండలో ఎక్కువ సేపు ఉంటే మెలనోమా అనే క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందట. ఇది చాలా ప్రమాదకరమైనది అంటున్నారు నిపుణులు. దీనికి సర్జరీ మాత్రమే చికిత్స. ఆ తర్వాత కీమోథెరపీ, రేడియోథెరపీ వంటివి మాత్రమే అందుబాటులో ఉన్నాయి. బేసల్ సెల్ కార్సినోమా క్యాన్సర్.. సూర్య కిరణాల వల్ల వచ్చే చర్మ క్యాన్సర్ లలో ఈ క్యాన్సర్ కూడా ప్రధానమైనది.

## పిల్లలకు ఎలాంటి ఆహారం ఇస్తున్నారు?



ప్రస్తుతం మలబద్ధకం సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఈ సమస్య చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు కూడా సామాన్యంగా వస్తుంటుంది. అయితే ఆహార పదార్థాలు, ఆహార అలవాట్లే దీనికి కారణం అంటారు నిపుణులు.తిన్న ఆహారం సరిగా జీర్ణం అవదు. దీని వల్ల కూడా మలబద్ధకం సమస్య వస్తుందట. అయితే చిన్న పిల్లలకు కూడా ఈ సమస్య వస్తుంది. మరి మీ పిల్లలను ఈ సమస్య వేధించవద్దు అంటే ఏం చేయాలో ఓ సారి చూసేద్దాం. చాలా మంది పిల్లలకు ఎప్పుడు కూడా పప్పు అన్నం పెడుతుంటారు. ప్రతి రోజు ప్రతి పూట కూడా పప్పు అన్నమే తినిపిస్తుంటారు. కొందరు పప్పు అన్నంతో పాటు పెరుగు అన్నం ఆడ్ చేస్తారు. చాలా మంది పిల్లలను మీరు అడిగితే కూడా ఇదే మాట చెబుతారు. పప్పు అన్నమో లేదా పెరుగు అన్నమో తిన్నామని సమాధానం ఇస్తుంటారు. మరి కేవలం ఈ పప్పు, పెరుగుల వల్ల పిల్లల పెరుగుదలకు కావాల్సిన విటమిన్లు, ప్రోటీన్లు, మినరల్స్ అందుతాయా అనే విషయాలను ఆలోచించరు. పప్పు పిల్లలకు బలం. కానీ పప్పు, పెరుగు జీర్ణం అవడానికి ఎలాంటి పదార్థాలను వారికి అందిస్తున్నాము అనేది కూడా దృష్టిలో పెట్టుకోవాలి.





# అవకాశాలు అందుకే తగ్గాయి

ఒకప్పుడు ఇలియానా అంటే కుర్రకారు కలల సుందరి. ఓ అయిదారేళ్లు తెలుగుతెరపై తన హవా నడిచిందని చెప్పొచ్చు. కానీ ఉన్నట్టుండి తెరమరుగైపోయింది. ఈ విషయంపైనే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వివరణ ఇచ్చింది ఇలియానా. ' 2006లో నా 'దేవదాసు' విడుదలైంది. అప్పట్నుంచీ ఆరేళ్ల పాటు తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో నేను బిజీ బిజీ. 2012లో 'బర్ఫీ' రూపంలో బాలీవుడ్ నుంచి పిలుపు వచ్చింది. మంచి అవకాశం.. వదులుకోకూడదని ఓకే చెప్పేశాను. ఆ సినిమా విడుదలై మంచి విజయాన్ని సాధించింది. ఓ విధంగా నేను పరిశ్రమలో వెనుకపడిపోవడానికి కారణం 'బర్ఫీ'నే. ఆ సినిమా విజయం సాధించడం వల్ల, ఇక నేను తెలుగులో నటించనని టాలీవుడ్ దర్శక, నిర్మాతలు ఫిక్స్ అయిపోయారు. దాంతో నాకు రావాల్సిన అవకాశాలు వేరొకరికి వెళ్లిపోయాయి. అందరూ అనుకున్నట్టే బాలీవుడ్‌లో నాకు మంచి అవకాశాలే వచ్చాయి. కానీ, నేను ఏ పాత్ర ఒప్పకున్నా వంద శాతం ఆ పాత్రకు న్యాయం చేయాలని కోరుకుంటాను. అందుకే.. పాత్రల్ని సెలక్టివ్‌గా ఎంచుకోవడం మొదలుపెట్టాను. ఈ క్రమంలో వచ్చిన మంచి అవకాశాలను కూడా వదులుకున్నా. ఆ సమయంలో నేను వదులుకున్న బాలీవుడ్ సినిమాలు బాగా ఆడి, అందులో నటించిన వాళ్లకు మంచి పేరు తెచ్చాయి. కాలక్రమేణా, బాలీవుడ్‌లో కూడా నాకు అవకాశాలు తగ్గాయి. ఇదంతా తలరాత అంతే.. విద్యాబాలన్, నేను కలిసి నటించిన 'దో ఔర్ దో ప్యార్' చిత్రంతో చాలా విరామం తర్వాత నాకు సక్సెస్ వచ్చింది. ప్రస్తుతం ఆ ఆనందంలో ఉన్నాను.' అంటూ చెప్పుకొచ్చింది గోవాభామ ఇలియానా.


# అదే మంచి నిర్ణయం

కెరీర్ ఆరంభంలో కథానాయిక తాప్సీ పేరు వింటే గ్లామర్ పాత్రలే గుర్తుకొచ్చేవి. దక్షిణాది సినిమాలకు విరామం తీసుకొని పూర్తిగా బాలీవుడ్‌పై దృష్టిపెట్టిన తర్వాతే ఈ భామ ప్రయోగాత్మక కథాంశాల్లో మెప్పించింది. ముఖ్యంగా పింక్, నామ్ షబానా, ముల్క్ వంటి చిత్రాలు ఆమెకు తిరుగులేని గుర్తింపు తీసుకొచ్చాయి. అతి తక్కువ సమయంలోనే హిందీ చిత్రసీమలో మహిళా ప్రధాన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది తాప్సీ. లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను ప్రేక్షకులు ఆదరించడం వల్లే తాను బాలీవుడ్‌లో నిలదొక్కుకున్నానని, లేకుంటే పదేళ్ల క్రితమే కెరీర్ ముగిసిపోయేదని తాప్సీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొంది. ఆమె మాట్లాడుతూ 'ప్రేక్షకులు లేడీ ఓరియెంటెడ్ కథలను ఆదరించే ధోరణి క్రమంగా పెరుగుతున్నది. ఇదొక శుభపరిణామం. ది డర్టీ పిక్చర్, కహానీ, క్వీన్ లాంటి సినిమాలు మహిళా ప్రధాన కథలను ఎంచుకోవడానికి ప్రేరణ నిచ్చాయి. ఇండస్ట్రీలో నేను సక్సెస్ కాగలననే నమ్మకాన్ని ఇచ్చాయి. 'పింక్' చిత్రంతో కథల ఎంపికలో నా పంథా మార్చుకున్నా. నా కెరీర్‌లో అదే అత్యుత్తమ నిర్ణయం. అప్పటి నుంచే నటిగా నా ప్రతిభ ప్రపంచానికి తెలిసింది' అని చెప్పింది. ప్రస్తుతం తాప్సీ హిందీలో మూడు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.



# పుష్పరాజ్ మేనియా షురూ

దేశవ్యాప్తంగా 'పుష్ప 2' మేనియా మొదలైంది. సరికొత్త అప్‌డేట్‌లను అందిస్తూ చిత్ర బృందం ప్రచారంలో జోరు పెంచింది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. విడుదలకు ఇంకా మూడు మాసాలకుపైగా సమయం ఉండటంతో ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఉత్సుకతను పెంచుతున్నది. మ్యూజిక్ ప్రమోషనల్‌లో భాగంగా 'పుష్ప..పుష్పరాజ్' అంటూ సాగే తొలి లిరికల్ వీడియోను నేడు విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో అల్లు అర్జున్ మాస్ గెటప్‌లో దర్శనమిస్తున్నారు. దేవిశ్రీప్రసాద్ స్వరాలందించిన ఈ సినిమా గీతాలు తొలిభాగం తరహాలోనే సంగీత ప్రియులను ఉర్రూతలూగిస్తాయని మేకర్స్ చెబుతున్నారు. రష్మిక మందన్న, ఫహద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: మిరోస్లా క్యూబో బ్రోజెక్, సంగీతం: దేవిశ్రీప్రసాద్, నిర్మాతలు: నవీన్ ఏర్నేని, వై.రవిశంకర్, కథ, కథనం, దర్శకత్వం: సుకుమార్.బి.



# 'దేవకీ నందన వాసుదేవ' ఫస్ట్ సింగిల్ ఏమయ్యిందే..

'హీరో' చిత్రంతో సక్సెస్ ఫుల్ గా ఎంట్రీ ఇచ్చిన సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా ప్రస్తుతం గుణ 369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో 'దేవకీ నందన వాసుదేవ'చేస్తున్నారు. హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం. 1గా ఎన్ఆర్ఐ (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. గతంలో కథానాయకుడి పాత్రను పరిచయం చేసిన టీజర్ సినిమా ప్రిమైజ్ ని ప్రజెంట్ చేసింది. టీజర్ కు చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ చేశారు మేకర్స్. ఫస్ట్ సింగిల్ ఏమయ్యిందే ప్రోమోను విడుదల చేశారు. ఇటీవలి కాలంలో అనేక చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌లను అందించిన సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో ఆకట్టుకునే బీట్‌లతో అద్భుతమైన పాటని అందించారు. ఈ పాట అశోక్ గల్లా తన లవ్ వారణాసి మానస పట్ల ఆరాధనని చూపుతుంది. ఈ పాటలో అశోక్ గల్లా ఆనందంగా కనిపించగా, వారణాసి మానస అందంగా ఉంది. వీరి జోడి తెరపై ఆకర్షణీయంగా కనిపించింది. పూర్తి సాంగ్ మే 3 న విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. గ్రాండ్ ప్రొడక్షన్ డిజైన్‌తో భారీ ఎత్తున తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రసాద్ మూరెళ్ల డీవోపీగా పని చేస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. నటీనటులు: అశోక్ గల్లా, వారణాసి మానస



# అక్షయ తృతీయకు బంగారం కొనుగోళ్లు మందకొడిగా ఉండవచ్చు...




అక్షయ తృతీయకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ రోజు బంగారాన్ని కొనుగోలు చేయడం చాలా శుభప్రదంగా పరిగణిస్తారు. ఏటా ఈ రోజున దేశంలో వేల కోట్ల రూపాయల విలువైన బంగారాన్ని కొనుగోలు చేస్తారు. ఈసారి అక్షయ తృతీయ సందర్భంగా బంగారం వ్యాపారం జరిగే సూచనలు కనిపించడం లేదు. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ప్రకారం.. ఈసారి అక్షయ తృతీయ సందర్భంగా బంగారానికి వినియోగదారుల డిమాండ్ ప్రభావితం కావచ్చు. అధిక బంగారం ధరలు, పెళ్లిళ్ల సీజన్ లేకపోవడం లేదా తక్కువ వివాహాలు, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి విధించిన పరిమితుల కారణంగా బంగారం డిమాండ్ ప్రభావితం కావచ్చంటున్నారు బులియన్ మార్కెట్ నిపుణులు. అయితే, అక్షయ తృతీయకు ముందు ఏదైనా ధరలో స్థిరత్వం ఉంటే, అప్పుడు డిమాండ్ చూడవచ్చు అని భారతదేశంలోని WGC పరిశోధనా విభాగాధిపతి కవితా చాకో అంటున్నారు. ఏదైనా ధర స్థిరత్వం కొంత ఉపశమనం కలిగించవచ్చు. మరోవైపు, ఈ ఏడాది బంగారం ధరలు నిరంతరం పెరగడం వల్ల పెట్టుబడి డిమాండ్‌ను పెంచవచ్చని ఆయన అన్నారు. ప్రస్తుత ఏడాదిని పక్కన పెడితే దాదాపు రెండు నెలలుగా బంగారం ధరల్లో మంచి పెరుగుదల కనిపిస్తోంది. దేశీయంగా ధరలు 10 గ్రాములకు రూ.50,000 నుంచి రూ.60,000కి పెరగడానికి దాదాపు ఏడాది పట్టింది. మరోవైపు 10 గ్రాములు రూ.60,000 నుంచి రూ.70,000కి చేరుకోవడానికి కేవలం ఐదు నెలల సమయం పట్టింది. బంగారం ధరల కారణంగా డిమాండ్‌పై ప్రభావం ఉంటుందని కొన్ని గణాంకాలు చెబుతున్నాయి. ధరల పెరుగుదల గణనీయంగా బంగారం వినియోగ డిమాండ్‌పై ప్రభావం చూపిందని, ముఖ్యంగా ఆభరణాలు మొత్తం వినియోగంలో దాదాపు మూడు వంతుల వాటాను కలిగి ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. అదనంగా చాలా ఆభరణాల కొనుగోళ్లు వివాహానికి సంబంధించినవి.. వినియోగదారులు కొత్త కొనుగోళ్లు చేయడానికి ధరల స్థిరీకరణ కోసం వేచి ఉన్నారు. మరోవైపు, వినియోగదారులు పాత ఆభరణాలను మార్పిడి చేయడం/అమ్మడం ద్వారా ఈ పరిస్థితిని ఉపయోగించుకుంటున్నారు. ఈ ఏడాది (ఏప్రిల్-మే) ఎన్నికలకు సంబంధించిన పరిమితులు, తక్కువ వివాహాల కారణంగా డిమాండ్ కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని WGC ఇండియాలోని రీసెర్చ్ అనలిస్ట్ తెలిపారు.

# ఎవరెస్ట్ ఫుడ్స్ మసాలలపై నిషేధం....!




మసాలాల మిశ్రమాలలో క్యాన్సర్ కారక పురుగుమందు ఇథిలిన్ ఆక్సైడ్ అవశేషాలు పరిమితికి మించి ఉన్నట్టు గుర్తించడంతో హాంకాంగ్, సింగపూర్ ప్రభుత్వాలు.. భారతీయ ప్రముఖ మసాలా దినుసుల బ్రాండ్లు ఎండీహెచ్, ఎవరెస్ట్ ఫుడ్స్‌కి చెందిన పలు ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం విధించిందంటూ వస్తున్న వార్తలపై ఎవరెస్ట్ ఫుడ్స్ స్పందించింది. తమ కంపెనీ ఉత్పత్తుల అమ్మకాలపై నిషేధం విధించలేదని వివరణ ఇచ్చింది. సింగపూర్‌లో 1 ఉత్పత్తిని రీకాల్ చేశారని తెలిపింది. ఎవరెస్ట్ ఉత్పత్తులను ఏ దేశంలోనూ నిషేధించలేదంది. హాంకాంగ్ నిర్ణయం నేపథ్యంలో సింగపూర్ ప్రభుత్వం ఒక ఉత్పత్తిని రీకాల్ చేసిందని తెలిపింది. రీకాల్ చేసిన ఉత్పత్తుల అమ్మకాలను నిలిపివేయాలని తమ సింగపూర్ దిగుమతిదారుని ఆ దేశ ప్రభుత్వం కోరిందన్నారు. కంపెనీకి చెందిన 60 ఉత్పత్తుల్లల్లో కేవలం దానిని మాత్రమే రీకాల్ చేశారని వివరించింది. తమ ఉత్పత్తులు సురక్షితమైనవని, అధిక నాణ్యత కలిగినవని ఈ సందర్భంగా వినియోగదారులకు ఎవరెస్ట్ కంపెనీ హామీ ఇచ్చింది. కాగా ఎండీహెచ్ ప్రైవేటు లిమిటెడ్, ఎవరెస్ట్ ఫుడ్స్ ప్రొడక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు సంబంధించిన మసాల ఉత్పత్తుల అమ్మకాలపై హాంకాంగ్ ప్రభుత్వం నిషేధం విధించినట్టు వార్తలు వెలువడ్డాయి. ఇటీవలే సింగపూర్ ప్రభుత్వం కూడా నిషేధం విధించిందని తెలిపాయి. ఈ కంపెనీలు అమ్ముతున్న పలు మసాలాల మిశ్రమాలలో క్యాన్సర్ కారక పురుగుమందు ఇథిలిన్ ఆక్సైడ్ అవశేషాలను గుర్తించామని, పరిమితికి మించిన మోతాదులో ఉన్నట్టు తేలిందని, అందుకే హాంకాంగ్ ప్రభుత్వం నిషేధం విధించిందని కథనాలు వచ్చాయి. కాగా, భారతీయ మసాలా దినుసుల బ్రాండ్లకు విదేశాల్లో రీకాల్‌ను ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు.

# ఏటీఎం వద్ద ఇలాంటి పొరపాట్లు చేస్తున్నారా?



నగదు ఉపసంహరించుకునేటప్పుడు మీ కార్డ్ ఏటీఎంలో చిక్కుకుపోయినట్లయితే జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే అక్కడ ఒక్క పొరపాటు పెద్ద మోసానికి దారి తీస్తుంది. మోసగాళ్లు రూపొందించిన కొత్త ఏటీఎం స్కామ్‌ను తాజా నివేదిక వెల్లడించింది. ఈ స్కామ్‌లో ఏటీఎం నుండి కార్డ్ రీడర్‌ను తీసివేయడం జరుగుతుంది, దీని వలన కస్టమర్ కార్డ్ మెషీన్‌లో ఇరుక్కుపోయేలా చేస్తుంది. ఇది జరిగిన తర్వాత మోసగాళ్లు వారి పిన్‌ను నమోదు చేయడం ద్వారా కస్టమర్‌కు సహాయం చేస్తారు. పిన్ పని చేయనప్పుడు వారు బ్యాంక్‌లో ఫిర్యాదు చేయమని బాధితుడికి సూచిస్తారు. వినియోగదారుడు వెళ్లిన తర్వాత మోసగాళ్లు మెషీన్‌లో ఉన్న కార్డును తీసి బాధితుడి ఖాతా నుంచి డబ్బులు డ్రా చేస్తారు. ఈ స్కామ్ చాలా ప్రమాదకరమైనది. ఎందుకంటే ఇది అపరిచితులపై బాధితుడి నమ్మకాన్ని, క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన్నప్పుడు సహాయాన్ని అంగీకరించడానికి వారి సుముఖతను దెబ్బతీస్తుంది. ATM వినియోగదారులు అప్రమత్తంగా ఉండటం మరియు ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే వారి బ్యాంకుకు నివేదించడం చాలా ముఖ్యం. ఏటీఎం మెషీన్లను ఉపయోగించి ప్రజలను మోసం చేయడానికి స్కామర్లు కొత్త సాంకేతికతను అభివృద్ధి చేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియా వార్తల ప్రకారం, వారు మెషీన్ నుండి కార్డ్ రీడర్‌ను తీసివేస్తారు. దాని కారణంగా కస్టమర్ కార్డ్ లోపల చిక్కుకుపోతుంది. స్కామర్‌లు పిన్ నంబర్‌ని అడగడం ద్వారా సహాయాన్ని అందిస్తారు. అలాగే దానిని నమోదు చేయడంలో విఫలమైనట్లు నటిస్తారు. అప్పుడు వారు కస్టమర్ ఫిర్యాదు చేయడానికి, ఏటీఎం నుండి దూరంగా వెళ్లడానికి అవకాశాన్ని ఉపయోగించుకుంటారు. కస్టమర్ వెళ్లిన తర్వాత, స్కామర్‌లు కార్డును తిరిగి పొంది డబ్బును విత్‌డ్రా చేసుకోవడానికి ఉపయోగిస్తారు.

# రీట్స్..
## ఇన్విట్స్‌లో ఏది ఉత్తమం?




రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్ (రీట్స్)ను నూతన ఆర్థిక సాధనాలుగా చెప్పుకోవచ్చు. అయినప్పటికీ మ్యూచువల్ ఫండ్స్ వంటివే. మదుపరుల నుంచి నిధులను సేకరించి ఆఫీస్ స్పేస్, మాల్స్, హెూటల్స్, రెసిడెన్షియల్ ప్రాపర్టీస్, గిడ్డంగుల వంటి ఆదాయ కారక రియల్ ఎస్టేట్ ప్రాపర్టీల్లో పెట్టుబడులుగా పెడుతాయి. ఈ పెట్టుబడులపై అద్దె రూపంలో వచ్చిన ఆదాయాన్ని.. ఇన్వెస్టర్లకు డివిడెండ్ల రూపేణా పంపిణీ చేస్తాయి. రీట్స్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో నమోదవుతాయి. డీమ్యాట్ ఖాతా ద్వారా షేర్లలో ఎలాగైతే మనం పెట్టుబడులు పెడుతామో అలాగే వీటిల్లోనూ పెట్టుబడి పెట్టవచ్చు. రీట్‌లో కనీస పెట్టుబడి ఒక్కో లాట్‌కు రూ.10,000-15,000 మధ్య ఉంటుంది. మీ పెట్టుబడుల్లో వైవిధ్యం కోసం వీటిని ఎంచుకోవచ్చు. ఇన్విట్స్ అంటే? రీట్స్ తరహాలోనే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్ (ఇన్విట్స్) ఉంటాయి. అయితే నిర్మాణ రంగ ప్రాజెక్టుల్లో రీట్స్ పెట్టుబడులు పెడితే.. ఇన్విట్స్ మాత్రం మౌలిక రంగంలో పెట్టుబడులను పెడుతాయి. రహదారులు, విద్యుదుత్పత్తి కేంద్రాలు, ట్రాన్స్‌మిషన్ లైన్స్, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులుంటాయి. డివిడెండ్ల రూపంలో ఇన్వెస్టర్లకు రెగ్యులర్ ఇన్‌కమ్‌ను అందిస్తాయి. ఇక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కంపెనీలు ఇన్విట్స్‌ను ఏర్పాటు చేస్తాయి. తద్వారా వివిధ మౌలిక రంగ ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులను సమీకరిస్తాయి. ట్రస్టీ, స్పాన్సర్, ఇన్వెస్ట్‌మెంట్-ప్రాజెక్ట్ మేనేజర్‌లు ఉంటారు.

# రిజిస్ట్రేషన్ కాని ఫ్లాట్లకూ రుణాలిస్తారా?
## తెలియాలంటే ఇది చదవాల్సిందే..



హెూమ్ లోన్లను మంజూరు చేసే బ్యాంకులు, ఇతర రుణదాతలు చట్టబద్ధంగా డాక్యుమెంట్లు కలిగిన ఆస్తులపై రుణాలను మంజూరు చేస్తాయి. ఎందుకంటే రుణం ఇచ్చేటప్పుడు వారు ప్రాథమికంగా నిర్ధారించుకునే అంశం అదే. లేకపోతే ఆర్థిక నష్టాలతో పాటు చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఆస్తికి సంబంధించి రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు వారు మంజూరు చేసిన రుణానికి భద్రతగా ఉంటాయి. సొంత ఇల్లు ఏర్పాటు చేసుకోవడం ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి కల. తమ ఆదాయానికి అనుగుణంగా ఇల్లు, ఫ్లాట్ ను సమకూర్చుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు. ముఖ్యంగా ఇల్లు లేదా ఫ్లాట్ కొనుగోలు చేయడానికి హెూమ్ లోన్ల పై ఆధారపడతారు. ప్రతినెలా వాయిదాల రూపంలో ఈఎంఐలు కట్టేలా రుణాలను తీసుకుంటారు. రిజిస్ట్రేషన్ అయిన ఫ్లాట్లకు అన్ని బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయి. కానీ అన్ రిజిస్టర్డ్ ఫ్లాట్లకు రుణాలు ఇస్తారా? వాటిని కోనుగోలు చేస్తే కలిగే ఇబ్బందులు వస్తాయా? వాటిపై లోన్లు కావాలంటే ఏం చేయాలి? పూర్తి వివరాలు తెలుసుకుందాం రండి. ప్రభుత్వానికి సంబంధించిన స్థానిక ఆస్తి రిజిస్ట్రీల కింద అధికారికంగా నమోదు చేయబడని వాటినే అన్ రిజిస్టర్డ్ ఆస్తులు అంటారు.

వాటి నిర్మాణం పూర్తి కాకపోవడం, పత్రాల పని ఇంకా పురోగతిలో ఉండడం, ఆస్తిని నమోదు చేయడానికి యజమాని ఇష్టపడకపోవడం తదితర అంశాలు దానికి కారణం కావచ్చు. ఏదిఏమైనా ఆస్తి రిజిస్ట్రేషన్ అనేది కేవలం చట్టపరమైన అవసరం మాత్రమే కాదు. దాని యజమాని ప్రామాణికతను కూడా తెలియజేస్తుంది. ఆ ఆస్తిపై వివాదాలు, పునఃవిక్రయంలో ఇబ్బందులు కూడా కారణమవుతాయి. హెూమ్ లోన్లను మంజూరు చేసే బ్యాంకులు, ఇతర రుణదాతలు చట్టబద్ధంగా డాక్యుమెంట్లు కలిగిన ఆస్తులపై రుణాలను మంజూరు చేస్తాయి. ఎందుకంటే రుణం ఇచ్చేటప్పుడు వారు ప్రాథమికంగా నిర్ధారించుకునే అంశం అదే. లేకపోతే ఆర్థిక నష్టాలతో పాటు చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఆస్తికి సంబంధించి రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు వారు మంజూరు చేసిన రుణానికి భద్రతగా ఉంటాయి.

# 50 లక్షల సేల్స్‌ను సొంతం చేసుకున్న కారు




కారు కొనుక్కోవాలని ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారు. కానీ అనుగుణంగా బడ్జెట్ ఉన్నవారు మాత్రమే 4 వెహికల్ ను సొంతం చేసుకుంటున్నారు. ఈ తరుణంలో మారుతికి చెందిన కార్లకు ఎక్కువగా డిమాండ్ ఏర్పడుతోంది. సామాన్యులకు సైతం సరసమైన ధరల్లో కారు అందిచేలా ఈ కంపెనీ వివిధ మోడళ్లను మార్కెట్లోకి తీసుకొస్తుంది. దీంతో అన్ని వర్గాల వారు మారుతి కార్లు అంటే లైక్ చేస్తారు. అయితే ఈ కంపెనీకి చెందిన ఓ కారు లాంచ్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు అత్యధిక సేల్స్ ను సొంతం చేసుకుంది. ఏకంగా 50 లక్షల టార్గెట్ ను రీచ్ చేసిందంటే ఎవరైనా నమ్ముతారా? ఆ వివరాల్లోకి వెళితే.. భారత్ లో అత్యధికంగా అమ్ముడుపోతున్న కార్లు ఏవంటే ముందుగా మారుతికి చెందిన వ్యాగన్ ఆర్, హ్యుందాయ్ ఐ 10 తదితర కార్లు పేర్లు చెబుతున్నారు. కానీ మారుతి నుంచి రిలీజ్ అయిన కొన్ని మోడళ్లు బెస్ట్ సెల్లింగ్ కార్ల జాబితాలో పడిపోయాయి. వాటిలో గతంలో మారుతి సుజుకి 800 ఉండేది. కానీ ఆ తరువాత ఈ కంపెనీ నుంచి రిలీజ్ అయిన ఆల్టో కారును వినియోగదారులు విపరీతంగా ఆదరించారు. 2000 సంవత్సరంలో మార్కెట్లోకి వచ్చిన ఆల్టో కారు ఇప్పటి వరకు 50.60 లక్షల కార్లు అమ్ముడుపోయాయి. ఈ రికార్డును ఇతర కార్లు బ్రేక్ చేస్తాయా? అంటే చెప్పలేమని కొందరు అంటున్నారు.

# ఢిల్లీలో వంద స్కూళ్లకు ఒకేసారి బాంబు బెదిరింపులు



న్యూఢిల్లీ :ఢిల్లీ ఎన్‌సిఆర్ ఏరియాలో బుధవారం దాదాపు 100 స్కూళ్లకు ఒకేసారి ఈమెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. దాంతో అప్రమత్తమైన స్కూల్ యాజమాన్యాలు వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించారు. ముందు జాగ్రత్త చర్యగా పాఠశాలలను ఖాళీ చేయించారు. అనేక ప్రైవేట్ స్కూళ్లకు కూడా బెదిరింపులు వచ్చాయి. బాంబ్ స్కాడ్‌తో పోలీస్‌లు స్కూళ్లలో తనిఖీలు జరిపారు. చివరకు అవి నకిలీ బెదిరింపులే అని ఆందోళన చెందవలసిన పనిలేదని హెూం మంత్రిత్వశాఖ వెల్లడించింది. అన్ని స్కూళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేయడమైందని, ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించలేదని ఢిల్లీ పోలీస్‌లు తెలియజేశారు.

ప్రజలు ఆందోళన చెందకుండా , ప్రశాంతంగా ఉండాలని అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శివహరి మీనా కోరారు. అన్ని స్కూళ్లకు ఒకే ఒక చోట నుంచి ఒకే ఒక ఈమెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చాయని, అందులోని కథనం కూడా ఒకేలా ఉందని ఢిల్లీ పోలీస్‌లు చెప్పారు. ఢిల్లీ లోని ద్వారక, చాణక్యపురి, మయూర్ విహార్, వసంత్‌కుంజ్, సాకేత్ స్కూళ్లకు మొదట ఈ బెదిరింపులు వచ్చాయి. ఆ తర్వాత రాజధానితోపాటు నోయిడా లోని దాదాపు 100 పాఠశాలలకు బెదిరింపు ఈమెయిల్ వచ్చినట్టు అధికారులు వెల్లడించారు. కొన్ని స్కూళ్లలో ఈ రోజు పరీక్షలు జరుగుతున్నాయి. బెదిరింపుల కారణంగా వాటిని మధ్య లోనే ఆపి వేసి విద్యార్థులను ఇంటికి పంపించారు.

**తల్లిదండ్రులకు విద్యామంత్రి ఆతిశీ విజ్ఞప్తి**

విద్యార్థుల తల్లిదండ్రులు ఈ బెదిరింపులకు ఆందోళన చెందవద్దని ఢిల్లీ విద్యామంత్రి ఆతిశీ విజ్ఞప్తి చేశారు. స్కూళ్ల ఆవరణలన్నీ ఢిల్లీ పోలీస్‌లు తనిఖీ చేశారని, విద్యార్థులను ఖాళీ చేయించి ఇళ్లకు పంపడమైందని చెప్పారు. ఏ స్కూలులో కూడా ఇంతవరకు ఏదీ దొరకలేదని పేర్కొన్నారు. స్కూళ్ల వద్ద అగ్నిమాపక వాహనాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉన్నాయి. బాంబు స్కాడ్‌లు, స్కూళ్లలో సోదాలు సాగిస్తున్నారు.

**బాంబు బెదిరింపులు ఎక్కడ నుంచో బయటపడింది : ఎల్‌జి సక్సేనా**

ఈమెయిళ్ల ద్వారా బాంబు బెదిరింపులు ఎక్కడ నుంచి వచ్చాయో బయటపడిందని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా వెల్లడించారు. దీనిపై దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించిన నిందితులు ఎవరైనా క్షమించేది లేదని ,కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. సక్సేనా మోడల్ టౌన్ ఏరియా లోని డిఎవి స్కూలును సందర్శించారు. ఢిల్లీ పోలీస్‌లు వెంటనే స్పందించి ఆ ప్రాంతమంతా దిగ్బంధం చేశారని చెప్పారు. బాంబు డిస్పోజల్, డాగ్‌స్కాడ్లతో తనిఖీలు చేస్తున్నారని చెప్పారు. అంతకు ముందు ఈ బెదిరింపులపై తక్షణం దర్యాప్తు చేపట్టాలని సమగ్ర నివేదిక అందించాలని పోలీస్ కమిషనర్‌ను ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఆదేశించారు.

# కెసిఆర్‌కు బిగ్ షాక్..

## కాంగ్రెస్‌లో చేరిన ఇంద్రకరణ్ రెడ్డి

లోక్ సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. పార్టీ కీలక నేత ఇంద్రకరణ్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొద్దిసేపటిక్రితం ఆయన గాంధీ భవన్ లో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. అంతకుముందు, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి ఇంద్రకరణ్ రెడ్డికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను అధినేత కేసీఆర్‌కు పంపించారు. బీఆర్ఎస్ సర్కార్ లో ఇంద్రకరణ్ రెడ్డి మంత్రిగా పనిచేశారు. కాగా, ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## కెసిఆర్ పాలనలో పాలమూరు ఆకుపచ్చగా మారింది: కెటిఆర్

హైదరాబాద్: సమైక్య పాలనలో కరువు కాటకాలకు, వలసలకు పేరొందిన ఉమ్మడి పాలమూరు జిల్లా కెసిఆర్ హయాంలో ఆకుపచ్చగా మారిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. తన ట్విట్టర్ లో కెటిఆర్ స్పందించారు. బిఆర్ఎస్ పాలనలో సాగునీరు అందటంతో పడావుబడ్డ పాలమూరు నేల పసిడి పంటలతో సస్యశ్యామలమైందని, సుభిక్షంగా మారిందన్నారు. మహబూబ్‌నగర్ ప్రాంత అభివృద్ధికి దోహదపడ్డ గులాబీ జెండా అని, ఈ గడ్డపై మరోసారి ఎగరాల్సిన సమయం వచ్చిందని, మన బిఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి, పాలమూరు ముద్దుబిడ్డ మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. శ్రీనివాస్ రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపిగా నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. రైల్వే స్టేషన్ల సుందరీకరణ, కొత్త రైల్వే లైన్లు, రైల్వే బ్రిడ్జీల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తన హయంలో సాధించారని కెటిఆర్ గుర్తు చేశారు. మన్నె శ్రీనివాస్ రెడ్డి లోక్‌సభలో సుమారు రెండు వందల చర్చల్లో పాల్గొని మూడు వందలకు



పైగా ప్రశ్నలు సంధించారని కొనియాడారు. ఎంఎస్ఎన్ ఫౌండేషన్ ద్వారా ఆయన కరోనా కష్టకాలంలో, ఇతర సమయాల్లో నిరుపేదలకు అండగా నిలిచారన్నారు. కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీల అసమర్థతతోనే పాలమూరు ప్రాంతం వెనుకపడేయబడిందని ఆయన మండిపడ్డారు.




న్యూఢిల్లీ: మహారాష్ట్రకు చెందిన చెందిన 14 ఏళ్ల బాలిక అత్యాచారానికి గురై గర్భం దాల్చిన విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. బాలిక 30 వారాల గర్భాన్ని విచ్ఛిత్తి చేసుకునేందుకు దేశ అత్యున్నత న్యాయస్థానం అనుమతినిస్తూ ఆదేశాలు ఇచ్చింది. తాజాగా ఇందుకు సంబంధించిన ఆదేశాలను సుప్రీం వెనక్కి తీసుకుంది. గర్భ విచ్ఛిత్తి తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో తమ కుమార్తె ఆరోగ్యం విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తూ బాలిక తల్లిదండ్రులు వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో బాలిక ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఇంతకుముందు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకుంటున్నట్లు ధర్మాసనం పేర్కొంది. ఇక బాలిక అత్యాచారానికి గురై గర్భం దాల్చిన విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న ఆమె తల్లి బాలిక గర్భవిచ్ఛిత్తి కోసం బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ వారికి నిరాశ ఎదురైంది. దాంతో సుప్రీంకోర్టుకు వెళ్లారు. దీనిపై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేపీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం గర్భవిచ్ఛిత్తికి అనుమతించింది. బాధితురాలికి సంపూర్ణ మద్దతు అందించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న విస్తృత అధికారాలతో ఈ తీర్పును వెలువరించింది. అలాగే ముంబైలోని సియాన్ ఆసుపత్రి బోర్డు నివేదికను కూడా పరిగణనలోకి తీసుకుంది. సాధారణంగా మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం ప్రత్యేక అవసరాలున్న వారు, వివాహిత మహిళలు, అత్యాచార బాధితులు 24 వారాల వరకు తమ గర్భాన్ని వైద్యుల సూచనల మేరకు విచ్ఛిత్తి చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. ఆ సమయం దాటితే తప్పకుండా న్యాయస్థానం అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

# ఓటర్ టర్న్అవుట్ అకస్మాత్తుగా పెరగడంపై మమత సందేహం

ఫరక్కా : లోక్‌సభ ఎన్నికల తొలి విడత , రెండో విడతల్లో ఓటింగ్ డేటాను సవరిస్తూ ఎన్నికల కమిషన్ తుది జాబితా ప్రకటించడం ,ఇందులో ఓటర్ టర్న్అవుట్ అకస్మాత్తుగా పెరగడంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సందేహాలు వ్యక్తం చేశారు.ఎన్నికల కమిషన్ తాజా గణాంకాల్లో పోలింగ్ శాతం ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. పశ్చిమబెంగాల్ లోని ఫరక్కాలో బుధవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ,పలు ఈవీఎంల జాడ తెలియకుండా పోవడంతో ఫలితాలను బీజేపీ తారుమారు చేసే అవకాశాలున్నాయనే సందేహం కలుగుతోందన్నారు. తొలి, రెండో విడత ఫైనల్ టర్న్అవుట్‌ను ఎన్నికల కమిషన్ మంగళవారం విడుదల చేసింది. రెండు విడతల్లోనూ ఓటింగ్ శాతం 66 శాతానికి పైగా ఉంది. ఇంతకు ముందు పోలింగ్ లెక్కలతో పోలిస్తే ఈసీ తుది జాబితాలో ఓటింగ్ శాతం 3 నుంచి 4 శాతం పెరిగింది. ఈసీ ప్రకటించిన తుది జాబితా ప్రకారం తొలి విడతలో 66.14 శాతం పోలింగ్ నమోదు



కాగా, రెండో విడతలో 66.71 శాతం నమోదైంది. రెండు దశలకు సంబంధించి రాష్ట్రాల పరంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఈ జాబితాను ఈసీ విడుదల చేసింది.

# చైనాలో కుంగిన రోడ్డు.. 19 మంది మృతి



బీజింగ్ : దక్షిణ చైనా లోని గ్వాంగ్‌డాంగ్ రాష్ట్రంలో బుధవారం ఓ హైవే రోడ్డులో కొంతభాగం కుప్పకూలిపోవడంతో 19 మంది మృతి చెందారు. స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ లోని మీజౌ, డాబు కౌంటీ నగరాల మధ్య ఉన్న రోడ్డులో కొంతభాగం బుధవారం తెల్లవారు జామున 2.10 గంటల ప్రాంతంలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న 18 వాహనాల్లోని 49 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు , అధికారులు వెంటనే స్పందించి దాదాపు 500 మంది సిబ్బందితో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించగా, వారిలో 19 మంది మృతి చెందారు. మరోముప్పై మంది తీవ్రంగా గాయపడడంతో వారికి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల పరిస్థితి నిలకడగా ఉన్నట్టు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. వీడియోలో అకస్మాత్తుగా రోడ్డు నేల లోకి దిగబడి పోవడంతో రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనాలు లోతైన గోతిలో పడిపోయాయి. అందులోంచి మంటలు, పొగలు వస్తున్నట్టుగా కనిపిస్తోంది. గ్వాంగ్‌డాంగ్ ప్రాంతంలో ఇటీవల విపరీతమైన వాతావరణ మార్పులు , వరదలు, సుడిగాలులు, సంభవించడం వల్ల ఈ ప్రమాదం చోటు చేసుకొని ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

## పోలీస్ స్టేషన్‌లోని బీరువాలో లక్షల్లో సొమ్ము మాయం.. విచారణలో మైండ్ బ్లాంక్ అయ్యే నిజం

మన ఇళ్లకి ఎవరైనా కన్నాలు వేస్తే పోలీస్ స్టేషన్‌కు వెళ్తాం.. మరి పోలీస్ స్టేషన్‌లోనే చోరీ జరిగితే.. కర్నూలు జిల్లాలో ఇలాంటి ఘటనే జరిగింది. ఏకంగా పోలీస్ స్టేషన్‌లోనే ఓ వ్యక్తి చోరీ చేశాడు. వామ్మో పోలీస్ స్టేషన్‌లోనే దొంగతనామా.. అన్ని గుండెలు ఎవరికి ఉన్నాయ్ అనుకుంటున్నారా..? ఇంకెవరికీ అక్కడ పనిచేసే.. ఓ పోలీసే. వినడానికి ఆశ్చర్యంగా ఉండొచ్చు కానీ ఇది నిజం. ఈ ఘటన గురించి తెలిసినవారందరూ నివ్వెరపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కర్నూలు జిల్లా ఆదోలు పట్టణంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్?లో పెద్ద మొత్తంలో నగదు మాయమైంది. బీరువా లాకర్లలో ఉంచిన 5.63 లక్షల సొత్తు మాయమైంది. అయితే బీరువా ఏం డ్యామేజ్ కాలేదు. తాళాలు వేసినవి వేసినట్టే ఉన్నాయి. దీంతో నగదు ఎలా పోయిందో పోలీసులకు అర్థం కాలేదు. ఇది ఇంటి దొంగల పనే అనుకున్నారు. ఆ తర్వాత విచారణలో బీరువాలో సొమ్ము చోరీ చేసింది హెూంగార్డేనని తేలింది. వివిధ కేసుల్లో దొరికిన నగదును ఆదోని టూటౌన్ పోలీసులు ఓ బీరువాలో పెడుతూ ఉంటారు.

## కొవిషీల్డ్‌తో దుష్పరిణామాలు..

# భారత్‌లోనూ ప్రకంపనలు

న్యూఢిల్లీ: కొవిడ్ టీకా కొవిషీల్డ్‌తో అరుదుగా దుష్పరిణామాలు ఏర్పడే అవకాశం ఉందని బ్రిటిష్ ఫార్మా కంపెనీ ఆస్ట్రాజెనకా అంగీకరించడంతో ప్రపంచవ్యాప్తంగా గగ్గోలు పుట్టింది. కొవిషీల్డ్ టీకా వల్ల అరుదైన సందర్భాల్లో రక్తం గడ్డకట్టడం, ప్లేట్‌లెట్ కౌంట్ పడిపోవటం వంటి పరిస్థితులకు దారితీయవచ్చని బ్రిటన్ హైకోర్టుకు సమర్పించిన డాక్యుమెంట్స్‌లో ఆస్ట్రాజెనకా వెల్లడించినట్లు బ్రిటన్‌కు చెందిన ప్రముఖ దినపత్రిక ది టెలిగ్రాఫ్ ఓ కథనం ప్రచురించింది. ఈ కథనం ప్రకంపనలు రేపడంతో భారత్‌లో విశాల్ తివారి అనే న్యాయవాది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కోవిషీల్డ్ టీకా వేసుకున్నవారికి జరిగిన దుష్పరిణామాలపై అధ్యయనానికి మెడికల్ నిపుణుల ప్యానెల్ ఏర్పాటు చేసేలా కేంద్రాన్నిఆదేశించాలని కోరారు. ఢిల్లీ ఎయిమ్స్ డైరక్టర్‌తో పాటు సుప్రీంకోర్ట్ రిటైర్డ్ న్యాయమూర్తి పర్యవేక్షణలో ఈ ప్యానెల్ పనిచేసేలా చూడాలని న్యాయవాది కోరారు. అదే సమయంలో కొవిషీల్డ్ కారణంగా మరణించిన అలాగే తీవ్ర దుష్పరిణామాలు ఎదుర్కొన్న వారికి నష్టపరిహారం చెల్లించేలా సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేయాలని న్యాయవాది కోరారు. భారత్‌లో కొవిషీల్డ్ వ్యాక్సిన్ తయారీకి పుణెలోని సీరమ్ ఇన్‌స్టిట్యూట్‌కు లైసెన్స్ ఇచ్చిన సంగతిని న్యాయవాది తివారి గుర్తు చేశారు. భారత్‌లో 175 కోట్ల కొవిషీల్డ్ వ్యాక్సిన్లు వేశారని కూడా న్యాయవాది సుప్రీంకోర్ట్ దృష్టికి తెచ్చారు. మరోవైపు ఆస్ట్రాజెనకాపై బ్రిటన్‌లో ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. కొవిషీల్డ్ కరోనా టీకా అనేక సందర్భాల్లో మరణాలతోపాటు తీవ్ర దుష్ప్రభావాలకు కారణమైనట్లు ఆరోపిస్తూ బ్రిటన్ హైకోర్టులో 50మందికి పైగా బాధితులు కేసులు వేశారు. 100 మిలియన్ పౌండ్ల నష్ట పరిహారం కోరారు.




Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com